విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:74 | volume: 1, Issue:74 | ఆదివారం 12 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## కోర్టులో కేసు.. బయట నాయకుల ఆరోపణల జ్వాలలు




తెలంగాణలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రస్తుతం హైకోర్టు పరిధిలోకి చేరింది. ఈ విషయంపై కోర్టు విచారణ కొనసాగుతుండగా, బయట రాజకీయ వర్గాల్లో తీవ్ర వాగ్వాదం చెలరేగుతోంది. బీసీల ఆందోళన, ప్రభుత్వ ధోరణి, ప్రతిపక్షాల విమర్శలు ఇవన్నీ పరిస్థితిని మరింత రాజకీయరంగు పులుముతున్నాయి.ప్రస్తుతం రాష్ట్ర పాలక పక్షం రిజర్వేషన్ల విస్తరణను సామాజిక న్యాయం వైపు తీసుకున్న చారిత్రక నిర్ణయంగా పేర్కొంటోంది. బీసీ జనాభా అధికం ఉన్న రాష్ట్రంలో వారికి తగినంత ప్రాతినిధ్యం రావాలని ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రకటన రాజకీయ వేదికలపై పెద్ద చర్చకు దారి తీసింది. అయితే, చట్టపరమైన పరిమితులు, రాజ్యాంగ పరిమాణాలు దాటి ప్రభుత్వం వేగంగా వ్యవహరించిందని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. కోర్టు విచారణలో, రిజర్వేషన్ల పరిమితి 50 శాతం దాటకూడదనసుప్రీం కోర్టు మార్గదర్శకాలపై న్యాయవాదులు దృష్టి సారించారు. ఈ సమయంలో, బీసీ సంఘాలు మాత్రం బహిరంగంగా ర్యాలీలు, ఆందోళనలు నిర్వహిస్తూ రిజర్వేషన్ అమలు తక్షణం కావాలని డిమాండ్ చేస్తున్నాయి. కోర్టు తీర్పు రావకముందే రాజకీయ నేతలు వారి వారి సమీకరణలతో బీసీ ఓటు బ్యాంకుపై దృష్టి పెట్టడం మరింత చర్చనీయాంశమైంది.ఇక, రిజర్వేషన్ అంశంపై మంత్రులు ఒకరిపై ఒకరు మాటల దాడికి దిగడం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దశను తెచ్చింది. బీసీ రిజర్వేషన్ పెంపు కోసం తాము చేసిన కృషిని ముందు పెట్టుకోవాలని కొందరు నాయకులు ప్రయత్నిస్తుండగా, మరికొందరు ఈ నిర్ణయం పూర్తిగా ఎన్నికల రాజకీయాల కోసం తీసుకున్నదని ఆరోపిస్తున్నారు. హైకోర్టు న్యాయస్థానంలో వాదనలు సాగుతుండగా, బయట మీడియా ఎదుట నాయకుల ఆరోపణలు – ప్రతియుత్తరాలతో రాజకీయ వేడి పెరుగుతోంది. బీసీ విద్యార్థి సంఘాలు, ఉద్యోగుల సంఘాలు కూడా ఈ అంశంపై బహిరంగంగా స్పందిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తేగా, కొందరు సంఘాలు న్యాయపోరాటానికి సిద్ధం అవుతున్నాయి. రిజర్వేషన్ అమలు కోసం ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని సమాజ వర్గాలు కోరుతున్నాయి. మరోవైపు, కోర్టు తుదితీర్పు వచ్చే వరకు ఏ చర్య చేపట్టకూడదని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో, రాబోయే రోజుల్లో కోర్టు తీర్పుతో పాటు రాజకీయ పరిణామాలు తెలంగాణలో మరోసారి బీసీ రాజకీయాలపై పెద్ద చర్చను తీసుకురానున్నాయి. 42 శాతం రిజర్వేషన్ కేవలం శాతం గణాంకం మాత్రమే కాదు, ఇది సామాజిక సమతుల్యత, ఓటు రాజకీయాలు, న్యాయవ్యవస్థ ఈ మూడింటి మిళితం అయిన సున్నితమైన అంశంగా మారింది.

## ఫార్ములా–ఈ రేస్ తెలంగాణకు తెరిచిన గ్లోబల్ గేట్వే



తెలంగాణ అనే పేరు దేశీయ చర్చలకే పరిమితం కాకుండా, ప్రపంచ సాంకేతిక వేదికలపై వినిపించాలన్న లక్ష్యంతో తమ పాలన కాలంలో అనేక నిర్ణయాలు తీసుకున్నామనీ, వాటిలో అత్యంత ధైర్యవంతమైన మరియు విజన్‌తో కూడిన అడుగు ఫార్ములా–ఈ రేస్ నిర్వహణేనని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. భారతదేశ చరిత్రలో తొలిసారిగా హైదరాబాద్ నగర రోడ్లపై ప్రపంచంలో అత్యంత వేగంగా దూసుకెళ్లే ఎలక్ట్రిక్ రేసింగ్ కార్లు పరిగెత్తిన క్షణం, అది కేవలం ఒక క్రిడా సంఘటనగా కాకుండా, తెలంగాణ భవిష్యత్ ఆర్థిక ప్రయాణానికి శంఖారావంగా నిలిచిందని ఆయన గుర్తుచేశారు. ఆ రేస్ సమయంలో వచ్చిన అంతర్జాతీయ మీడియా దృష్టి, గ్లోబల్ ఇన్వెస్టర్ల ఆసక్తి, టెక్ కంపెనీల స్పందను అయి తెలంగాణను 'గ్లోబల్ మొబిలిటీ హబ్'గా ప్రకటించే స్థాయికి తీసుకెళ్లాయని చెప్పారు. సుమారు 700 కోట్లు చలామణి అయిన ఆర్థిక వ్యవహారాలతో పాటు, ప్రపంచ ఆటోమొబైల్ దిగ్గజాలు హైదరాబాద్‌ను పరిశోధన, తయారీ, ప్రదర్శనలకు సరైన వేదికగా గుర్తించడం ఇదే ఈవెంట్ ప్రభావమని వివరించారు. హైదరాబాద్ అనే నగరం ఇప్పటికే ఐటీ రంగంలో ప్రపంచ దృష్టిని ఆకర్షించినప్పటికీ, మొబిలిటీ, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నాలజీల వైపు అడుగులు వేయడం ద్వారా భవిష్యత్ పారిశ్రామిక విప్లవానికి అద్దం పెట్టిందని కేటీఆర్ అన్నారు. టీ–హబ్ ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేషన్ కేంద్రంగా వెలుగొందగా, టీ–వర్క్స్ దేశంలో అతిపెద్ద ప్రోటోటైపింగ్ హబ్‌గా ఎదిగి, ఒక ఆలోచన పుట్టి ఉత్పత్తిగా మారే దూరాన్ని తెలంగాణ ప్రమాదకరంగా తగ్గించిందని పేర్కొన్నారు. "నేడు యువతరం ఒక ఐడియా ఆలోచించే సమయానికే, ఆ ఐడియా ప్రోటోటైప్ రూపం దాల్చే వ్యవస్థ తెలంగాణలో రెడీగా ఉంది. ఇది సర్వసాధారణం కాదు, ఇది అధునాతన ఆలోచనల శక్తి" అని ఆయన గర్వంగా అన్నారు.ఈ శబ్దం టైర్లది కాదు, ఇది భవిష్యత్తు గర్జన." ఈ ఈవెంట్ తరువాత ప్రపంచ టెక్ సంస్థలు హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ జోన్‌గా పరిశీలించడం మొదలుపెట్టాయని, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, బ్యాటరీ సాంకేతికత, స్వచ్ఛ ఇంధన పరిశోధన కేంద్రాల ఏర్పాటుకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపడం తెలంగాణ విజన్ విజయమని కేటీఆర్ గర్వంతో గుర్తుచేశారు. భవిష్యత్తు నగరాలు పెట్రోల్ లేదా డీజిల్ వాసనలతో కాదు, శుద్ధమైన శక్తి, హరిత టెక్నాలజీల శక్తితో ముందుకు సాగుతాయని, ఆ ట్రాక్‌పై ముందుగా పరిగెత్తినది హైదరాబాద్ అని ఆయన ప్రకటించారు.

## రాజా సింగ్ డీజీపీకి లేఖ



గోషామహల్ శాసనసభ సభ్యుడు రాజా సింగ్ తనపై అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారంటూ రాష్ట్ర పోలీసు ప్రధానాధికారి కి లేఖ రాశారు. మధ్యప్రదేశ్‌లో తాను చేసిన ప్రసంగాన్ని వక్రీకరించి, హైదరాబాద్ ప్రాంతానికి సంబంధం లేకుండా ఇక్కడ కేసులు నమోదు చేయడం అన్యాయం అని మండిపడ్డారు. ఆ కేసుల వెనుక ఉన్న కారణాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాజా సింగ్ తనపై నమోదైన కేసుల జాబితాను పాత్రికేయుల ముందుంచారు. మధ్యప్రదేశ్‌లో జరిగిన ఒక హిందూ సభలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించిన తీరు సరైంది కాదని తెలిపారు. హైదరాబాద్ నగర పరిధికి సంబంధం లేని విషయంలో ఇక్కడ కేసులు ఎలా పెడతారని ప్రశ్నించారు కాంచన్‌బాగ్, శాలిబండ, నాంపల్లి, అంబర్‌పేట్, బంజారా హిల్స్, ఫలక్‌నుమా, చంద్రాయణగుట్టతో పాటు కర్ణాటకలోని బీదర్, బసవకళ్యాణ్ ప్రాంతాల్లో కూడా తనపై కేసులు ఉన్నాయని చెప్పారు. మొత్తం ముప్పై ఒక స్టేషన్లలో కేసులు నమోదు చేయడం రాజకీయ ఉద్దేశంతో చేసిన చర్యగా అభివర్ణించారు.ఈ కేసులన్నింటిపై తక్షణ విచారణ జరిపి, అన్యాయం ఆపాలని, తాను న్యాయం పొందేలా చర్యలు తీసుకోవాలని రాజా సింగ్ డీజీపీని కోరారు. ప్రజాప్రతినిధులపై ఇలాంటి ఒత్తిడి తంతులు ప్రజాస్వామ్యానికి హాని చేస్తాయని హెచ్చరించారు.

## టెండర్ల వివాదంతో కాంగ్రెస్‌లో చిచ్చు



**– పొంగులేటిపై కొండా సురేఖ ఆగ్రహం..**

తెలంగాణ ప్రభుత్వంలో ఇద్దరు కీలక మంత్రుల మధ్య విభేదాలు బహిరంగ స్థాయికి చేరాయి. మేడారం ఆలయ అభివృద్ధి పనుల టెండర్ల కేటాయింపులో జోక్యం చేసుకుంటున్నారంటూ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని ఆమె నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.దాదాపు రూ. 71 కోట్ల విలువైన మేడారం అభివృద్ధి పనుల టెండర్‌ను తన అనుచరుడి కంపెనీకి అనుకూలంగా మలుపుతిప్పేందుకు పొంగులేటి ప్రయత్నిస్తున్నారని సురేఖ ఆరోపించినట్లు తెలిసింది. తన శాఖ పరిధిలోని పనుల్లో ఇన్‌చార్జ్ మంత్రి హోదాలో జోక్యం చేసుకోవడం సరైంది కాదని ఆమె స్పష్టం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ముఖ్యమంత్రి కూడా మేడారం అభివృద్ధి పనులను ప్రతిష్టాత్మకంగా తీసుకుని స్వయంగా పర్యటించిన సందర్భంలోనే ఈ వివాదం తెరపైకి రావడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అంతేకాకుండా, ఈ విషయం పార్టీ అధిష్టానం వరకూ వెళ్లడంతో ఢిల్లీ నేతలు కూడా దృష్టి సారించినట్లు సమాచారం. ఇద్దరు సీనియర్ నేతల మధ్య మొదలైన ఈ అంతర్గత విభేదాలను ఎలా అదుపు చేస్తారన్నదే ఇప్పుడు పరిశీలనీయాంశం. రాబోయే మేడారం జాతర దృష్ట్యా టెండర్ల ప్రక్రియపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం ఇలాంటి సమయానికి విభేదాలు తీవ్ర రూపం దాల్చడం రాజకీయ వర్గాల్లో వివిధ కోణాల్లో విశ్లేషణకు దారితీస్తోంది.

## హైదరాబాద్‌కు కొత్త రూపం

## ఇవ్వబోతున్న టి–స్క్వేర్



– భవిష్యత్తు సాంకేతిక మార్గంలో తెలంగాణ దూసుకెళ్తోందని సీఎం రేవంత్ స్పష్టం...

హైదరాబాద్ నగరానికి చిహ్నంగా నిలిచేలా టి–స్క్వేర్ ప్రాజెక్టును రూపుదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఐటీ కార్యాలయాలు ఎక్కువగా ఉన్న రైడర్గ్ ప్రాంతం మధ్యలో, రోజు మొత్తం ప్రజలు సందర్శించేలా ప్రత్యేక కేంద్రంగా దీనిని అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. నవంబర్ నెలాఖరుకల్లా పనులు ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. "టి–స్క్వేర్ కేవలం ఒక నిర్మాణం కాదు అది హైదరాబాద్ కొత్త ప్రతిఛాయ. ప్రజలకు వినోదం, విశ్రాంతి, పర్యాటకులకు ఆకర్షణ, వ్యాపారాలకు అవకాశాలు లాంటి రూపం ఉండాలి" అని సీఎం అన్నారు. రాత్రింబవళ్లు జీవంతో ఉండేలా, వెలుగులతో మెరిసేలా, పెద్ద ప్రకటన బోర్డులు, చలనం ఉండే ప్రదర్శనలతో ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. ప్రపంచంలో పేరొందిన సంస్థలకు కూడానూ స్థలం కల్పించి, యువతకు సృజనాత్మక ఆత్మవిశ్వాసం కలిగించేలా ఇది ఉండాలని చెప్పారు. వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా పార్కింగ్ ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు.

## తెలంగాణలో మళ్లీ రాజకీయ వేడి

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఉష్ణోగ్రత పెరిగింది. అసెంబ్లీ సమావేశాలు దగ్గరపడుతుండటంతో పాలక బృందం, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం రోడ్డుమీదకే దిగింది. ముఖ్యంగా ఉద్యమ జాతీయతను మళ్లీ ప్రజల్లో నింపుకునే ప్రయత్నంలో పాలక ప్రభుత్వం ఉంటే, నిరుద్యోగం–వ్యవసాయ సమస్యలపై దాడి చేసేందుకు ప్రతిపక్షాలు వ్యూహం రచిస్తున్నాయి. రాష్ట్రంలో రైతు బకాయిలు, నోటిఫికేషన్లు లేటవడంతో నిరుద్యోగుల్లో అసంతృప్తి పెరుగుతున్న వేళ ప్రతిపక్షం ఈ అసంతృప్తిని బలంగా వినియోగించుకునే ప్రయత్నం చేస్తోంది. మరోవైపు ప్రభుత్వం మాత్రం సంక్షేమ పథకాలను వేగంగా అమలు చేస్తూ ప్రజాదరణను నిలుపుకోవాలని చూస్తోంది. తాజాగా జిల్లాల పర్యటనలు, సభలు, వరుసగా ప్రదర్శించిన శక్తి ప్రదర్శనలు నేతల మధ్య పోటీ తలపిస్తున్నాయి. పెద్ద సభలకు అనుమతి, పోలీసు అనుమతులపై వివాదాలు చెలరేగి, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం ప్రారంభించారు. సోషల్ మీడియా వేదికగా మాటల తూటాలు పేలుతుండగా, కొత్త కేడర్‌ను ఆకట్టుకునేందుకు యువ నేతల ప్రయత్నం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. నాయకుల కొత్త వ్యూహాల్లో ఒకటి – గ్రామస్థాయికి చేరేలా చిన్న సభలు, గడపగడప కార్యక్రమాలు నిర్వహించడం. జిల్లాల వారీగా బృందాలు విభజించి గ్రామస్థాయిలో విన్నప శిబిరాల పేరుతో మద్దతు వర్గాన్ని బలపరుస్తున్నారు. ఇదే సమయంలో టికెట్ ఆశావహుల్లోనూ చలనం మొదలైంది. పార్టీలు అంతర్గత సర్వేలు మొదలుపెట్టడంతో నేతల మధ్య సైలెంట్ పోటీ నడుస్తోంది. రానున్న నెలల్లో తెలంగాణాలో ఇదే వేడి రాజకీయాల వేగాన్ని మరింత పెంచేలా ఉందని గమనిక. అభివృద్ధి వాగ్దానాలా? లేక మళ్లీ ఉద్యమ స్వరాలా? – ఏదితో ప్రజల మనసు గెలుస్తామనే దానిపై అన్ని పార్టీలూ తమ తమ లెక్కలు వేసుకుంటున్నాయి.

# బెస్ట్ లెక్చరర్ గా దొగ్గలి స్వరూప..



**కరీంనగర్,అక్టోబర్11( మన వార్త ప్రతినిధి):** బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సతీమణి దొగ్గలి స్వరూప బెస్ట్ లెక్చరర్ అవార్డు అందుకున్నారు. గత పది సంవత్సరాల నుండి సాంఘిక గురుకుల కళాశాలలో మ్యాథమెటిక్స్ లెక్చరర్ గా పనిచేస్తూ విద్యార్థినులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దుతూ సబ్జెక్టు పరంగా విద్యార్థినులను స్టేట్ ర్యాంకులకు కృషి చేసినటువంటి లెక్చరర్ అని ఆమె ప్రతిభను గుర్తించి మన ఫౌండేషన్ ద్వారా ఆమెకు 2025 బెస్ట్ లెక్చరర్ అవార్డు ప్రకటించి దానిని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఆమెకు శాలువా కప్పి మెమొంటోను మరియు సర్టిఫికెట్ ఇచ్చి అభినందనలు తెలిపారు. బెస్ట్ లెక్చరర్ అవార్డు అందుకున్న స్వరూప ను తోటి అధ్యాపక బృందం,బందువులు,స్నేహితులు అభినందించారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



**కోహెడ అక్టోబర్ 11 (మన వార్త ప్రతినిధి)** సీసీఐ లో పత్తి అమ్ముకొని మద్దతు ధర పొందండి కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజ్ సిద్దిపేట జిల్లా కోహెడ మండలములోని ఆయా గ్రామాల రైతులు ప్రతి ఒక్కరూ దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ మద్దతు ధర క్వీటాలకు కు 8115 రూపాయలకు అమ్ముకొని లాభపడాలని, రైతులు అరుగాలం ఎన్నో కష్టాలను ఏదుర్కొని సాగుచేస్తున్నారని ప్రతి ఒక్క రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐలో పత్తి అమ్ముకోవాలని కోహెడ వ్యవసాయ కమిటీ చైర్మన్ బోయిన నిర్మల జయరాజ్ రైతులను కోరారు.

# సిరిగిరి రమేష్ హత్య కేసులో మరో నిందితుడి అరెస్ట్...




**వేములవాడ అక్టోబర్ 11 ( మన వార్త ప్రతినిధి)** వేములవాడ పట్టణంలో సిరిసిల్ల కు చెందిన మాజీ కౌన్సిలర్ సిరిగిరి రమేష్ హత్య కేసును పోలీసులు చేదించారు. వివరాల్లోకి వెళితేం చందుర్తి ప్రాంతంలో గల భూమిని ఎస్సీ కార్పొరేషన్ లోన్ పై పెట్రోల్ బంక్ స్థాపన కోసం చిర్రం రవి, సిరిగిరి రమేష్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించాడు. అయితే రమేష్ పెట్రోల్ బంక్ ఇవ్వకుండా, తిరిగి ఆ భూమిని రవికి రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో ఇద్దరి మధ్య భూవివాదం తలెత్తింది. ఈ భూమి తనదేనని చెప్పుకుంటూ రమేష్ దానిని ఇతరులకు అమ్మేందుకు ప్రయత్నాలు ప్రారంభించాడు. ఈ విషయం తెలుసుకున్న చిర్రం రవి, "రమేష్‌ను హతమార్చితేనే భూమి తిరిగి తనకు వస్తుంది" అనే ఉద్దేశంతో, తన స్నేహితులు ఏద్దండి వెంకటేష్, అలా వంశీ లతో కలిసి పథకం రచించాడు. పథకం ప్రకారం తేదీ 19-09-2025 రాత్రి సుమారు 8 గంటల సమయంలో పెద్దూరు సబ్ స్టేషన్ సమీపంలో, కారు ఆపి అందులో నిద్రిస్తున్న సిరిగిరి రమేష్‌పై దాడి చేశారు. అలా వంశీ రమేష్ కాళ్లు పట్టుకోగా, చిర్రం రవి వెనుక సీట్లో కూర్చొని అతన్ని గట్టిగా పట్టుకున్నాడు. ఈ సమయంలో డ్రైవర్ సీట్లో ఉన్న ఏద్దండి వెంకటేష్, తన వద్ద ఉన్న కత్తితో రమేష్ గొంతు మరియు ఛాతిపై పలు మార్లు పొడిచి హత్య చేశాడు. రమేష్ మృతి చెందినట్లు నిర్ధారించుకున్న తరువాత, శవాన్ని కారులో తీసుకెళ్లి వేములవాడ నంది కమాన్ సమీపంలోని నందీశ్వర టౌన్‌షిప్ వెంచర్ వద్ద కారు వదిలిపెట్టి ముగ్గురూ పారిపోయారు. సిరిగిరి రమేష్ వద్ద చిర్రం రవి మధ్యవర్తిత్వం ద్వారా పలు ఫ్లాట్లు కూడా కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. రమేష్ కొన్ని ఫ్లాట్లను డబుల్ రిజిస్ట్రేషన్ చేయడంతో ఆ వ్యవహారాలపైనా ఇరువురి మధ్య తీవ్ర విభేదాలు ఉన్నట్లు విచారణలో తేలింది. ఈ కేసులో ఇప్పటికే ఏద్దండి వెంకటేష్, అలా వంశీ లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు, తాజాగా ప్రధాన నిందితుడు చిర్రం రవిని కూడా పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. నేరస్తుల పట్టుబడటంలో కృషి చేసిన ఎస్సై రామ్మోహన్ మరియు సిబ్బంది తిరుపతి, సమియుద్దిన్, రాజకుమార్, పాష, గోపాల్ లను రివార్డుతో అధికారులు అభినందించారు.


## బీసీల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదు

# రిజర్వేషన్ అమలు కోసం...

**-కలసిరాని పార్టీలకు పుట్టగతులుండవు**

**-జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్...**

**గజ్వేల్ అక్టోబర్ 11 మన వార్త ప్రతినిధి** స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగ నియామకాల్లో కలిసిరాని రాజకీయ పార్టీలకు పుట్టగతులు ఉండవని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ హెచ్చరించారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టులను అడ్డం పెట్టుకొని 42 శాతం రిజర్వేషన్ అడ్డుకున్న వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్ధకమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీల జీవితాలతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధిని అడ్డుకుంటున్న రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రాజకీయ రిజర్వేషన్ తో పాటు విద్య, ఉద్యోగ నియామకాల బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆరు నెలలవుతుందని గుర్తు చేశారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదం పొందినప్పటికీ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉండడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం జీవో నెంబర్ 9 తేగా, రాజకీయ పార్టీల అండతో కొన్ని దుష్టశక్తులు అడ్డుకున్నట్లు విమర్శించారు. అయితే రాష్ట్రపతి, గవర్నర్ వద్ద ఉన్న పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నించకపోవడం తగదని నిలదీస్తూ వారిపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు ఎన్నికలు నిర్వహించవద్దని, ఇందుకోసం ప్రజలను చైతన్యం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరేష్, న్యాయవాది శ్రీనివాస్ పాల్గొన్నారు.



# వేములవాడలో కొండచిలువలను బంధించిన స్నేక్ క్యాచర్..




**-కొండచిలువలను పట్టి దూర ప్రాంతంలో వదిలిన జగదీష్‌ను సన్మానించిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి....**

**వేములవాడ అక్టోబర్ 11 ( మన మన వార్త ప్రతినిధి)** వేములవాడ పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వాగుల నుంచి కొండచిలువలు జనావాసాల్లోకి వచ్చాయి. ముఖ్యంగా బైపాస్ రోడ్డు, శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయ సమీపంలో ఈ కొండచిలువలు తిరుగుతుండటంతో స్థానికులు, భక్తులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.ప్రజల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన స్థానిక స్నేక్ క్యాచర్ మాదాసు జగదీష్ తన చాకచక్యం, అనుభవంతో ఆ కొండచిలువలను సురక్షితంగా పట్టుకున్నారు. ఎటువంటి హాని జరగకుండా వాటిని దూర ప్రాంతంలోని అడవిలో వదిలిపెట్టి, పట్టణ ప్రజలకు ఉపశమనం కలిగించారు.మాదాసు జగదీష్ సాహసం, సకాలంలో స్పందించి ప్రజల భయాన్ని పోగొట్టిన తీరును స్థానిక ఏఎస్పీ శేషాద్రి రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాదాసు జగదీష్‌ను తన కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ?ప్రకృతి విపత్తుల సమయంలో అడవి జంతువులు జనావాసాల్లోకి రావడం సహజమని, వాటిని హింసించకుండా పట్టుకుని సురక్షితంగా అడవిలో వదిలిపెట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రి రెడ్డి పేర్కొన్నారు. భయపడకుండా, వన్యప్రాణులకు హాని తలపెట్టకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. మాదాసు జగదీష్ సేవలను స్థానిక ప్రజలు కొనియాడారు.

# భీమేశ్వర స్వామి ఆలయంలో కోడెమొక్కును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




**-రాజన్న ఆలయం నుండి ఉత్సవ మూర్తులను భీమేశ్వర స్వామి ఆలయానికి పల్లకి సేవలో ఊరేగింపు...**

**వేములవాడ అక్టోబర్ 11 ( మన వార్త ప్రతినిధి )** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా, రాజన్న ఆలయం నుండి ఉత్సవ మూర్తులను భీమేశ్వర స్వామి ఆలయానికి పల్లకి సేవలో ఊరేగింపుగా ఆలయ అధికారులు, అర్చకులు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో లాంఛనంగా ఆర్జిత సేవలు ప్రారంభమయ్యాయి. నిత్యాన్నదాన సత్రం పై అంతస్తులో నేటి నుండి నిత్య కళ్యాణ సేవలు ప్రారంభమయ్యాయి. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కోడెమొక్కును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా రాజన్న ఆలయానికి వచ్చే భక్తుల కోసం భీమేశ్వర ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేద పండితులు, బ్రాహ్మణులు, పరిరక్షణ కమిటీ సభ్యుల సూచనలతో ప్రభుత్వం రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, భక్తుల సమక్షంలో గత ఏడాది నవంబర్ 20న రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 42 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ, 76 కోట్ల రూపాయలతో ఆలయ విస్తరణ పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ శృంగేరి పీఠాధిపతి వారి సూచనలు, అనుమతులు తీసుకొని ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రాజన్న ఆలయంలో జరుగుతున్న పనుల దృష్ట్యా స్వామివారి ఏకాంత సేవలు సజావుగా కొనసాగుతున్నాయని చెప్పారు.పార్వతీ పరమేశ్వర స్వామివారి ఉత్సవ మూర్తులను, క్షేత్రపాలకుడు అనంత పద్మనాభ స్వామి ఉత్సవ మూర్తులను రాజన్న భక్తుల మధ్య పల్లకి సేవలో భీమేశ్వర ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో దర్శనాలు, ఆర్జిత సేవలు కల్పిస్తున్నామని వివరించారు.రాజన్న భీమన్న ఆశీస్సులు అందరిపై ఉండాలని, లోకకళ్యాణం కలగాలని ఆకాంక్షిస్తూ వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజన్న ఆలయ పరిరక్షణ కమిటీ సభ్యుల సూచనలతో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని చెప్పారు.రాజన్న ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు, భక్తులు సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. రానున్న వందేళ్లలో కూడా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు వెడల్పు పనుల్లో ప్రభుత్వ అధికారుల సహకారం మరువలేనిదని అన్నారు.ఈ నెల 19న శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ శర్మ స్వామీజీ వేములవాడకు విచ్చేసి రాజన్న ఆలయాన్ని దర్శించి పలు సూచనలు, సలహాలు ఇవ్వనున్నారు. భక్తులందరూ స్వామిజీకి ఘనస్వాగతం పలుకుతూ పాల్గొనాలని ఆలయ అధికారులు కోరారు.


# నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ని కలిసిన వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు



**కల్వకుర్తి.అక్టోబర్ 11 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్ లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ని వారి నివాసంలో కలిసి వెల్జాల్ మరియు మాదాయ పల్లి గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలి అని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ మీరు అడిగిన రెండు గ్రామాల అభివృద్ధి కోసం త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్త మాజీ ఎంపిటిసి జి శ్రీనివాసమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి. నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏ. మధుసూదన్ రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ ఆయిల్ అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ, మల్లి కేడీ అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ లు, బి.నర్సింలు ఎం ఎ. అజీజ్ సీనియర్ నాయకులు పి అశోక్ బాబు, ఏ వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.ఆరిఫ్. నాయకులు టి కృష్ణయ్య గౌడ్.ఏ.కిరణ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా సూర్య

**ములుగు జిల్లా ఎటునాగారం మండలం అక్టోబర్ 11 మన వార్త ప్రతినిధి** కుటుంబ సమేతంగా నూతన వధువు-వరూలను ఆశీర్వదించిన కుంజా.కుసుమాంజలి-సూర్య తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు,సంక్షేమశాఖ మంత్రివర్యులు మతి. Dr,,దనసరి.అనసూయ(సీతక్క) ఆదేశాలమేరకు వారి కోడలు-కుమారుడు తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి-కుంజా.సూర్య కుటుంబసమేతంగా కలిసి ఈరోజు ఏటూరునాగారం మండల కేంద్రంలో జిల్లా ప్రధాన కార్యదర్శి-గుడ్ల.దేవేందర్ కుమార్తె-మణిచందన-భిక్షపతి ల వివాహమహోత్సవానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఇట్టి కార్యక్రమంలో భాగంగా,,,ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు-ఇస్సార్ ఖాన్,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు-మారం.సుమన్ రెడ్డి,జిల్లా BC సెల్ అధ్యక్షులు-వంగ.రవి యాదవ్,జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్-కర్రి.నాగేంద్రబాబు,రాష్ట్ర రవాణాశాఖ డైరెక్టర్-వసంత.శ్రీనివాస్ యాదవ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు-సర్వ.అక్షిత్,మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్-సోదరి.హరీష్,ములుగు మండల మహిళా అధ్యక్షురాలు-గుంటోజు.పావని మరియు యూత్ నాయకులు-మేకల.రాజేష్,బండి.రమేష్,పల్లకొండ.శ్యామ్,బత్తుల.గణేష్,పనికెల.రాజు,అల్లాల.క్రాంతి మరియు తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి




**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 11 (మనవార్త ప్రతినిధి):** ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా పాల్వంచలోని తెలంగాణ గిరిజన సంక్షేమ నివాస డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా ప్రత్యేక న్యాయ మేజిస్ట్రేట్ రెండో తరగతి మెండు రాజమల్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల పట్ల సమాజంలో కొనసాగుతున్న అసమానతలు, వివక్ష, భద్రతా లోపాలను ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరిలో అవగాహన పెరగాలని అన్నారు. బాలికల విద్య, ఆరోగ్యం, పోషణ, రక్షణ వంటి హక్కులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 11న ప్రపంచ బాలికల దినోత్సవం జరపడం వెనుక ఉద్దేశ్యం బాలికల హక్కుల పరిరక్షణతో పాటు సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పడమే అని వివరించారు. అదే విధంగా సమాచార హక్కు చట్టం గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బార్ సంఘం ఉపాధ్యక్షుడు గోపికృష్ణ మాట్లాడుతూ ప్రతి బాలిక తన ప్రతిభతో సమాజంలో మార్పుకు దారితీయగలదని అన్నారు. కాలం విలువను అర్థం చేసుకుని పట్టుదలతో, సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. బాలురు లేదా బాలికలు ప్రమాదంలో ఉన్నప్పుడు వెంటనే బాల సహాయ నంబర్ 1098 లేదా అత్యవసర నంబర్లు 100, 112కు సమాచారం ఇవ్వాలని విద్యార్థినులకు సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలల భద్రతలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ సంఘం ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, బాల సంక్షేమ కమిటీ సభ్యుడు సాదిక్ పాషా, కళాశాల ప్రిన్సిపాల్ అనురాధ, ఉప ప్రిన్సిపాల్ సంగీత, అధ్యాపకులు పుష్ప, రమ్య, సునీతతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

## వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా భద్రాచలంలో మెగా ర్యాలీ




**భద్రాచలం టౌన్, అక్టోబర్ 11. ( మన వార్త ప్రతినిధి).** ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం (వరల్డ్ మెంటల్ హెల్త్ డే) సందర్భంగా శనివారం భద్రాచలంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ అధికారులు, బలగాలు పాల్గొన్నారు. సిఆర్పిఎఫ్ క్యాంప్ నుంచి కాలేజ్ సెంటర్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మదన్మోహన్ మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజంలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు చిన్న విషయాలకే మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఒత్తిడి కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక మరణాలు, ఆత్మహత్యలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రజల్లో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు లయన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా ర్యాలీలు, ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు. మదన్మోహన్ మాట్లాడుతూ, మానసిక ప్రశాంతత కోసం ఇటువంటి అవగాహన ర్యాలీలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మదన్మోహన్, 141 సిఆర్పిఎఫ్ బెటాలియన్ సెకండ్ ఇన్ కమాండెంట్ రాజేష్ యాదవ్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాజశేఖర్, లయన్స్ క్లబ్ భద్రాచలం అధ్యక్షురాలు కమల తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టుకు ఆసిఫాబాద్ కలెక్టర్



**కొండగట్టు అక్టోబర్ 11 మన వార్త ప్రతినిధి**
కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ దోత్రే వెంకటేష్ ఐఏఎస్ దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు మరియు పూజారులు ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకుల చేత ఆశీర్వచనం పొందారు. ఆలయ అభివృద్ధి భద్రత ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొండగట్టు దేవస్థానం తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకతను సంతరించుకుందని

## ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ



**భద్రాచలం రూరల్, అక్టోబర్ 11. ( మన వార్త ప్రతినిధి ).** దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి గ్రామంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ, పౌష్టికాహార సరఫరా, చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత హెడ్మాస్టర్, వార్డెన్, ఉపాధ్యాయులకు సూచనలు డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ సూచనలు జరిచేశారు. శనివారం ఆయన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంటగది, స్టోర్‌రూమ్, డార్మెటరీ, డైనింగ్ హాల్ వంటి విభాగాలను పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం సమయానుకూలంగా భోజనం అందుతున్నదా లేదో విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. వర్షాకాలం నడుస్తున్నందున పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రాత్రివేళ విద్యార్థులు బయటకు రాకూడదని, విషపూరిత క్రిమికీటకాలు సంచరించే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని హెడ్మాస్టర్‌కు ఆదేశించారు. ఆరోగ్య పరీక్షల కోసం ఏ.ఎన్.ఎమ్.లకు సరఫరా చేసిన మెడికల్ కిట్లు పరిశీలించి, విద్యార్థులు అస్వస్థతకు గురైతే వెంటనే వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. డైలీ వేజ్ వర్కర్స్ సమ్మె కారణంగా ఉన్న సిబ్బందితోనే శుభ్రతా పనులు నిర్వహించి, వంట సిబ్బంది పరిశుభ్రత పాటించాలని, భోజనం వడ్డించే ముందు హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు రుచి చూసి తరువాతే విద్యార్థులకు సరఫరా చేయాలని అన్నారు. డివిజన్ స్థాయి క్రీడలలో ప్రదర్శన కనబర్చిన నాగేంద్రబాబు (వాలీబాల్), కోర్సా సాయిరాం (కోకో) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలను ప్రాతినిధ్యం వహించనున్నందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# బీసీ బిల్లుకు కేంద్రం సహకరించాలి...

**-బీసీ పొలిటికల్ జే ఏ సీ రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్...**

**పెబ్బేరు. అక్టోబర్11 (మన వార్త ప్రతినిధి)** బీసీ రిజర్వేషన్ల అమలులో కేంద్రం ఆటంకం కలిగించిందని



బిసి పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్ ఆరోపించారు. శనివారం వనపర్తిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశం తోనే బీసీ రిజర్వేషన్ అమలు కాకుండా అడ్డుకుందని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలకు రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే అసెంబ్లీలో చర్చ పెట్టిందని ఆ బిల్లును పార్లమెంటుకు పంపించడం జరిగిందని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఎన్నికల నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినప్పటికీ కోర్టు స్టే ద్వారా ఎన్నికలు వాయిదా పడడం బాధాకరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలకు ఎవరు అడ్డుపడుతున్నారో ప్రజలు గమనిస్తూ ఉన్నారని. వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ వనపర్తి టౌన్ అధ్యక్షులు దేవర శివ, రమేష్ గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్. నరేందర్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే రిపోర్ట్ ప్రజలకు అందుబాటులో ఉంచాలి : NC సంతోష్



**గజ్వేల్ అక్టోబర్ 11 మన వార్త ప్రతినిధి**
కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగనన సర్వే రిపోర్ట్ ఇప్పటికైనా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ అన్నారు శనివారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ హై కోర్ట్ 6వారాల సమయం ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కండ్లు తెరిచి BC లకు 42 స్థానిక ఎలక్షన్స్ లో న్యాయం చేయాలన్న తమిళనాడు తరహాలో 50 ని మించి రిజర్వేషని అమలు చేయాలన్న అప్పటి తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత లాగా 69 రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కోర్ట్ కేసులను కూడా అధిగమించి రిజర్వేషన్ సాదించాలన్న మీరు చెప్పుకుంటున్న శాస్త్రియ పద్దతిలో చేపట్టిన సర్వే లో BC వర్గాలు, OBC వర్గాలు మరియు MBC వర్గాల గణంకాలను ప్రజలకు అందుబాటులో ఉంచి ప్రజల అభిప్రాయాలను సేకరించి అన్ని అపోహలను తొలగించగలుగుతేనే కోర్ట్ కేసులు ఆదిగమించడం గాని మరియు 9వ షెడ్యూల్లో పెట్టె అవకాశం ఉంటుందని తద్వారా BC వర్గానికి 42 సాధించే మంచి అవకాశం ఉంటుందని, ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేసారు.

# దాతల సహాయం ఆదర్శనీయం : ఎంఈఓ పురందాస్



**చేవెళ్ళ: అక్టోబర్ 11 మన వార్త ప్రతినిధి.**
చేవెళ్ల మండలంలోని ఎన్కేపల్లి గ్రామ పాఠశాలలో టీచర్ కమల, భర్త మనోహర్‌బాబు దంపతులు విద్యార్థులకు దుస్తులు, షూస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పురందాస్ పాల్గొని విద్యార్థులకు నూతన దుస్తులు, షూస్ పంపిణీ చేశారు. దాతల దాతృత్వం ప్రశంసనీయం అని, విద్యార్థులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ వాగ్దేవి హైస్కూల్ విద్యార్థులు




**మల్యాల, అక్టోబర్ 11(మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండల కేంద్రంలోని శ్రీ వాగ్దేవి హైస్కూల్ కు చెందిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి నెట్ బాల్ కాంపిటీషన్ కు ఎంపికైనట్టు కరస్పాండెంట్ పోకల నరేష్ తెలిపారు. గత నెలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అత్యద్భుతంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అంజనితనయ, అక్షర, అశ్రిత, రక్షిత, అమూల్య, మధుమిత, సత్యవర్ధన్ లను ఎంపిక చేశారు. కాగా రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపికవ్వడం గర్వకారణం అని, ఈ విజయానికి కారకులైన వ్యాయామ ఉపాధ్యాయులు తిరుపతి, అక్షయ్, ఆశిక్, రేఖలను ఈ సందర్భంగా కరస్పాండెంట్ నరేష్ అభినందించారు.

## అల్వాల్‌లోని 573, 574 సర్వే నంబర్ల భూమి వివాదంపై మామిడి జనార్దన్ రెడ్డి స్పష్టీకరణ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 11 మన వార్త :** అల్వాల్ పరిధిలోని సర్వే నంబర్లు 573, 574లో ఉన్న సుమారు ఐదు ఎకరాల భూమికి సంబంధించిన సరిహద్దు వివాదంపై భూ యజమాని మామిడి జనార్దన్ రెడ్డి స్పందించారు. తనపై వస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తూ, ఆ భూమిపై పూర్తి యాజమాన్య హక్కులు తానికే ఉన్నాయని స్పష్టం చేశారు. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, 1986 నుంచి ఆ భూమిపై నా యాజమాన్యం కొనసాగుతోంది. రెవెన్యూ రికార్డులు, మరియు గతంలో న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులు కూడా నాకే అనుకూలంగా ఉన్నాయి అని తెలిపారు. పలు పత్రికలలో తప్పుడు వివరాలతో ప్రచురితమైన కథనాలు నిజానికి విరుద్ధమైనవి అని, కొంతమంది రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఈ అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. తన దగ్గర రెవెన్యూ అధికారులు నిర్వహించిన సర్వేలకు సంబంధించిన పంచనామా నివేదికలు కూడా ఉన్నాయని తెలిపారు. ఆరోపణలు చేస్తున్న వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి ఆరోపణలు చేయడం సమంజసం కాదు. నిజంగా ఎవరి వద్ద ఆధారాలు ఉన్నాయో వారు న్యాయపరంగా ముందుకు రావాలి అని జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. తదుపరి ఆయన పేర్కొంటూ, మున్సిపల్ నిబంధనల ప్రకారం నాలా కన్వర్షన్ పూర్తయిన తర్వాత పిటి నంబర్లు కూడా కేటాయించబడ్డాయి. ఈ నేపథ్యంలో ఎటువంటి అక్రమతలూ జరగలేదని స్పష్టం చేస్తున్నాను" అన్నారు. చివరిగా ఆయన సవాల్ విసురుతూ, భూ సరిహద్దు వివాదానికి తెరపడాలంటే రెవెన్యూ సర్వేకు మేము సిద్ధంగా ఉన్నాం. అసత్య ఆరోపణలు చేస్తున్న వారు కూడా ఆ సర్వేకు సిద్ధమా? అని ప్రశ్నించారు.



## మచ్చ బొల్లారం లో 60 ఏళ్ల పాత భవనంలో అక్రమ మార్పులు టౌన్ ప్లానింగ్ అధికారులు మౌనం!



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 11 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133వ డివిజన్, మచ్చ బొల్లారం ప్రాంతంలో సుమారు 60 ఏళ్ల క్రితం నిర్మించబడిన పాత భవనంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మార్పులు జరుగుతున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, ఇంటి యజమాని పాత నివాస గృహాన్ని కమర్షియల్ షాపులుగా మార్చేందుకు షెటర్లు ఏర్పాటు చేస్తూ, పర్మిషన్లు లేకుండా నిర్మాణ పనులు చేస్తున్నాడు. ఈ మార్పులు భవన స్థిరత్వాన్ని తీవ్రంగా దెబ్బతీయవచ్చని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాత నిర్మాణం ఇప్పటికే బలహీనంగా ఉంది. దానిపై ఇలాంటి మార్పులు చేస్తే ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉంది అని నివాసులు హెచ్చరిస్తున్నారు. స్థానికులు ఇప్పటికే ఈ అంశంపై అల్వాల్ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో అసంతృప్తి కలిగిస్తోంది. అధికారులు కేవలం ఫిర్యాదులు స్వీకరించడం తప్ప, స్థల పరిశీలన చేయడమే లేదు. ప్రమాదం జరిగిన తర్వాతే స్పందించాలా? అని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రజల అభిప్రాయం ప్రకారం, పాత భవనాల భద్రతపై టౌన్ ప్లానింగ్ విభాగం నిర్లక్ష్యం చూపడం వల్లే ఇలాంటి అక్రమ మార్పులు జరుగుతున్నాయి. అధికారులు వెంటనే నిద్రలేచి స్పందించి, పాత భవనాల నిర్మాణ భద్రతా పరిశీలన చేయాలి, అనుమతులు లేకుండా కమర్షియల్ షెటర్లు వేసిన వారికి నోటీసులు జారీ చేయాలి, ప్రమాదం జరగకముందే తగిన నిర్మాణ భద్రతా చర్యలు తీసుకోవాలి అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో భారీగా పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం!



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, అక్టోబర్ 11 మన వార్త:** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలు ఆగే పేరు లేకుండా పెరుగుతున్నాయి. ప్రతి వీధిలోనూ, ప్రతి కాలనీలోనూ పర్మిషన్‌లను ధిక్కరించి జరుగుతున్న ఈ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం పట్ల ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల అభిప్రాయం ప్రకారం, అధికారులు కేవలం నోటీసులు ఇచ్చి బాధ్యత తప్పించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టిల్ట్ ం 2 ఫ్లోర్లకు మాత్రమే పర్మిషన్ తీసుకుని, Gం 5 అంతస్తుల భారీ నిర్మాణాలు ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. అని నివాసులు వాపోతున్నారు. ఇలాంటి నిర్మాణాలు భవన నియమాలను బేఖాతరు చేయడమే కాకుండా, సమీప ప్రజల భద్రతకు కూడా ప్రమాదం కలిగించే స్థాయిలో ఉన్నాయి. అధికారులు నోటీసులు జారీ చేసినట్లు చూపించి, తరువాత వాటిని పక్కన పెట్టి, అవినీతి ముసుగులో పనులు కొనసాగించనివ్వడం జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు ప్రశ్నిస్తున్నారు పర్మిషన్ లేకుండా ఐదు అంతస్తుల భవనం ఎలా కట్టగలిగారు? అధికారుల అనుమతి లేకుండా ఇది సాధ్యమా? అని. స్థానికులు జిహెచ్ఎంసి కమిషనర్‌ను కోరుతూ, అక్రమ నిర్మాణాలపై తక్షణ విచారణ చేపట్టాలి, అవినీతి ఆరోపణలను పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి, పాత, బలహీనమైన ప్రాంతాలలో జరుగుతున్న అనధికార భవనాలను కూల్చివేయాలి, అని డిమాండ్ చేస్తున్నారు.

## చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

**చేగుంట అక్టోబర్ 11 ( మన వార్త ప్రతినిధి )** చేగుంట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఆరోగ్య కేంద్రం లోని హాజరు పట్టిక, మందుల స్టోరేజ్ రూములను పరిశీలించారు, ఆసుపత్రికి వచ్చిన రోగులకు మందులు ఇంజక్షన్, లు కుక్క కాటు కోతికాటు, ఇంజక్షన్ ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు, ఈరోజు రెండవ శనివారం అయినందున ఎవరు డ్యూటీలో ఉన్నది వాళ్లు సరిగా డ్యూటీలో ఉన్నారా లేదా అని హాజరు పట్టికను చూశారు. పిహెచ్సి లో డెలివరీలు ఎందుకు కావడం లేదని, డెలివరీలు ఇక్కడే జరిగే విధంగా వైద్యం అందించాలని, ప్రభుత్వ దవాఖానాలపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా చూడాలని,డెలివరీ రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పిహెచ్సి సిబ్బంది సి హెచ్ ఓ కాజా అనిషుద్దీన్, ఫార్మసీట్ రాజేష్, గోపి, ఏఎన్ఎం భాగ్య, మల్లీశ్వరి, పద్మ, అనిత, తదితరులున్నారు.



## జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన...

**-శిలాఫలకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్...**
**-స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులు...**
**-పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించిన హైకోర్టు చీఫ్ జస్టిస్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 11 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణ శంకు స్థాపన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యి జిల్లా కోర్టుల నూతన భవన శంకు స్థాపన , శిలా పలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తి , యాదాద్రి భువనగిరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి కె. శరత్ , ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులు జస్టిస్ కె. లక్ష్మణ్ , జస్టిస్ కె.సుజన , జస్టిస్ వి. రామకృష్ణ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయమూర్తి ఎ.జయరాజు , మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి.ముక్తిదా , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవి లత , భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ , అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్యాంసుందర్ , రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి సబిత , భువనగిరి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి , రామన్నపేట ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శిరీష , చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి , ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ , యాదాద్రి జూనియర్ సివిల్ జడ్జి చండీశ్వరి , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ యం.హనుమంతరావు , జిల్లా పరిపాలన యంత్రాంగం , రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు , డిప్యూటీ పోలీస్ కమిషనర్ అక్షాంశ్ యాదవ్ , జిల్లా పోలీసు యంత్రాంగం , భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వెంకటయ్య గౌడ్ , కార్యదర్శి బొల్లేపల్లి కుమార్ , జిల్లాలోని రామన్నపేట , చౌటుప్పల్ , ఆలేరు , భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు , కార్యదర్శులు ఉన్నత న్యాయస్థాన చీఫ్ జస్టిస్ కి , న్యాయ మూర్తులను సన్మానించి మెమెంటోలను అందచేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వెన్నెల , జె భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్.ఆర్.పాఠశాల విద్యార్తినిలచే స్వాగతనృత్యం చేయించారు. నేడు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా న్యాయమూర్తులు బాలికలకు శుభాకాంక్షలు తెలిపి వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ భువనగిరి హైదరాబాద్ కు దగ్గర్లో ఉండి భువనగిరి కోర్టులపై భారం అధికంగా ఉంటుందని దీనికై సాంకేతికంగా , ఇతరుల వనరుల పరంగా ఎంతో అవసరం ఉంటుందని దీనికై త్వరితగతిన భవన నిర్మాణం పూర్తి చేయాలని ఈరోజు ఈ శంకుస్థాపన నిర్వహించటం జరిగిందని , ముఖ్యంగా న్యాయవ్యవస్థలు రాజ్యాంగ లక్ష్యాలను చేరు కోవటానికి ప్రజలకు న్యాయం అందించటానికి న్యాయమూర్తులు , న్యాయవాదులు , న్యాయ శాఖలోని ఉద్యోగులు చిత్త శుద్ధితో నైతిక విలువలు కాపాడుతూ కృషి చేయాలని , వ్యవస్థలు ఎంత పటిష్టంగా ఉంటే తద్వారా దేశం పురోగమిస్తుందని తెలిపి దేశ సాయుధ దళాలు జాతి రక్షణకోసం ముందుండి దేశ సేవ చేస్తున్నారని దానిని మనం ఆశయంగా తీసుకోవాలని వ్యవస్థలపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని అనుసరిస్తూ మనం సేవలు అందించాలని తెలిపారు. యాదగిరిగుట్టలో ఈరోజు మంచిర్యాల జిల్లా శంకుస్థాపనను కూడా వర్చువల్ విధానంలో నిర్వహించారు.



## ఘనంగా పోషణ మహోత్సవం- స్త్రీల, పిల్లలు ఆరోగ్యంపై ఎఫర్ట్ సంస్థ అవగాహన

**-చిరుధాన్యాలతో పోషకాహారం - రాజేశ్వరి, సూపరవైజర్...**
**-పౌష్టికాహారం ప్రముఖ్యత తెలిసేవిధంగా ప్రదర్శన...**



**దుమ్ముగూడెం, అక్టోబర్ 11, ( మన వార్త ప్రతినిధి ).** దుమ్ముగూడెం మండలం కొత్తూరు గ్రామంలో పోషణ మాసోత్సవం సందర్భంగా పెద్ద కమలాపురం మరియు కొత్తూరు పంచాయితీల సంయుక్త ఆధ్వర్యంలో పోషణ మహోత్సవం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామ అంగన్వాడి కేంద్రం ప్రాంగణంలో నిర్వహించగా, ఎఫర్ట్ సంస్థ సిబ్బంది, స్థానిక మహిళలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధాన అంశంగా పోషకాహారం ప్రాముఖ్యతపై ప్రసంగాలు జరిగాయి. గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు సమృద్ధిగా పోషకాహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో సూపరవైజర్ రాజేశ్వరి వివరించారు. పోషకం లేమి కారణంగా తల్లులు, శిశువులు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను వివరించి, సరైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. ఎఫర్ట్ సంస్థ సిబ్బంది గోపి, నరసింహ చిరుధాన్యాల ప్రయోజనాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎఫర్ట్ సంస్థ తరఫున గర్భిణీలకు, బాలింతలకు, మరియు చిన్నారులకు సాంప్రదాయ చిరుధాన్యాలతో తయారుచేసిన లడ్డూలను పంపిణీ చేశారు. లడ్డూల్లో ఉపయోగించిన జొన్న, సజ్జ, కొర్ర వంటి చిరుధాన్యాలు శరీరానికి అవసరమైన మినరల్స్, ఐరన్, కాల్షియం, ప్రోటీన్లు సమృద్ధిగా అందిస్తాయని సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు టీ. కరుణ, వీరభద్రమ్మ, అంగన్వాడి కార్యకర్తలు పి. దుర్గ, కే. చిలకమ్మ, జి. లలిత కుమారి, టి. రుక్మిణి పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో మరియు కస్తూరిబా బాలికల పాఠశాలలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



**దుమ్ముగూడెం, అక్టోబర్ 11, ( మన వార్త ప్రతినిధి )** అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడ మండలం సీతారామాపురం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల హక్కులు, విద్య, పోషకాహారం, భద్రత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రిన్సిపాల్ విజేంద్ర సింగ్ మరియు వైస్ ప్రిన్సిపాల్ మనోజ్ మాట్లాడుతూ, బాలికల హక్కులు, లింగ సమానత్వం, గౌరవం, అవకాశాల ప్రాధాన్యం గురించి వివరించారు. బాలికల ఎదుగుదలకు విద్య కీలక భూమిక పోషిస్తుందని, సమాజంలో ఉన్న వివక్ష, బాల్యవివాహాలు, విద్యా లోపాలు వంటి సమస్యలపై చైతన్యం పెంచాల్సిన అవసరాన్ని వారు ఆసక్తిగా చెప్పారు. ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, ఎఫర్ట్ సంస్థ ఈ తరహా అవగాహన కార్యక్రమాల ద్వారా బాలికలలో చైతన్యం తీసుకువస్తోందని, వారి విద్య మరియు పోషకాహారంపై అవగాహన కల్పించడంలో భాగం కృషి చేస్తుంది అని పేర్కొన్నారు. బాలికల భద్రత, వైద్య సంరక్షణ, చట్టపరమైన హక్కుల గురించి సమాజాన్ని చైతన్యపరిచే ప్రయత్నం అంతర్జాతీయ బాలికా దినోత్సవ ప్రధాన లక్ష్యమని వివరించారు.ప్రతి సంవత్సరం అక్టోబర్ 11న అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరుపుకుంటారు. ఇది ఐక్యరాజ్యసమితి 2012లో ప్రారంభించిన వేడుక. లింగ వివక్ష నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, బాలికలకు సమాన హక్కులు, భద్రత, అవకాశాలు కల్పించడం, మరియు గౌరవముతో ఎదగడానికి ప్రోత్సహించడం ఈ దినోత్సవ ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజేంద్ర సింగ్, వైస్ ప్రిన్సిపల్ మనోజ్, ఉపాధ్యాయులు రమ్య, ఎఫర్ట్ సిబ్బంది మౌనిక, లీల, లావణ్య, గోపి, నారంహా రావు, అలాగే స్కూల్‌కి చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు.కస్తూరిబా బాలికల పాఠశాల నందు బాలిక దినోత్సవము వేడుకగా జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వాహకులు, పాల్గొన్న వారందరూ బాలికలకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభించేలా, సమాన హక్కులు కల్పించేలా, సామాజిక చైతన్యం పెంచేందుకు కృషి చేయుటకు జరుగుతుంది అని తెలిపారు.

## నిజాయితీ చాటుకున్న కండక్టర్



**కోదాడ అక్టోబర్ 11(మన వార్త ప్రతినిధి)** కోదాడ ఆర్టీసీ బస్సు కండక్టర్ ఎం. ప్రవీణ్ ప్రయాణికురాలు పోగొట్టుకున్న లక్ష రూపాయల విలువైన ఐఫోన్, నాలుగు లక్షల నగదు తో పాటు మరో ఆండ్రాయిడ్ ఫోన్ ను ఆమెకు అందజేసి నిజాయితీని చాటుకున్నాడు. ఈ సంఘటనతో, దొరికిన విలువైన వస్తువులను తిరిగి అప్పగించిన కండక్టర్ ను కోదాడ డిపో మేనేజర్ శ్రీనివాసరావు, సిబ్బంది అభినందించినారు. ప్రవీణ్ కుమార్ చర్య అందరి మన్ననలు పొందింది.

## గ్రూప్-2లో ఉద్యోగం సాధించిన శ్రీవాణి కి ఘన సన్మానం



**చందుర్తి, అక్టోబర్ 11, మన వార్త.** చందుర్తి మండల కేంద్రానికి చెందిన రాజూరి వెంకటేశం దేవేంద్ర ల కుమార్తె రాజూరి శ్రీవాణి గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించిన సందర్భంగా బీజేపీ నాయకులు పొంచేట్టి రాకేష్ ఆధ్వర్యంలో ఆమెను మరియు ఆమె తల్లిదండ్రులను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ చిన్న వయసులోనే గ్రూప్-2 ఉద్యోగం సాధించి చందుర్తి గ్రామానికి వన్నె తీసుకురావడం నిజంగా గర్వకారణమని, మధ్యతరగతి కుటుంబానికి చెందినా కూడా తల్లిదండ్రులు కష్టపడి చదివించి తమ బిడ్డను నేడు ఉన్నత స్థానంలో చూసి సంతోషిస్తున్నారని, శ్రీవాణి ని చూసి నేటితరం యువకులు చదువులో ముందుండి మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు మరియు తమ గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్త రాజు గుగ్గిళ్ళ సాగర్ బత్తుల వంశీ వెంగళ వెంకటేష్ మేడిశెట్టి శ్రీహరి చిలుక రాము తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**వేములవాడ, అక్టోబర్ 11, మన వార్త.** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వేములవాడ పట్టణ కేంద్రంలో శనివారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎలగందుల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్, అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, బీహెచ్పీఎస్ అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆవునూరి ప్రభాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న సందర్భంగా దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ మీద రాజ్యాంగ స్ఫూర్తి మీద ప్రజాస్వామ్య విలువల మీద దాడి చేయడమేనని, ఈ ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని అడ్వకేట్ రాకేష్ కిషోర్ ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయినందుకు ఓర్వలేని కొన్ని దుర్మార్గపు శక్తులు, న్యాయం పట్ల స్పష్టత కల్గి ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన ఒక దళితుడు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ ఉండడం ఓర్వలేని ఆధిపత్య శక్తులు చేస్తున్న దాడిగా, అత్యున్నతమైన స్థానంలో కూర్చున్న కూడా మా ఆత్మగౌరవం మీద చేస్తున్న దాడిగా భావిస్తున్నామని అన్నారు, ఢిల్లీ పోలీస్ యంత్రాంగం వెంటనే అరెస్టు చేసి కుట్ర చేసిన (శక్తులు) వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నం, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై దాడికి నిరసనగా జరుగు నిరసన కార్యక్రమాల్లో ప్రజాస్వామ్య వాదులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తి కలిగిన వారు, కులమతాలకతీతంగ భాగస్వాములు కావాలని పిలుపునిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఖానాపురం లక్ష్మణ్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు, ఎలగందుల బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్, ఆవునూరి లచ్చన్న మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, గుడిసె మనోజ్ కుమార్ మాదిగ విహెచ్పిఎస్ మండల కన్వీనర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గుడిసె మనోజ్ కుమార్ మాదిగ, సామల ప్రతాప్ మాదిగ, నేదురి బాబు మాదిగ, బొడ్డు బాబు మాదిగ, నేదురి నరసయ్య మాదిగ, ఎంఆర్పిఎస్ నాయకులు లక్కే మధు మాదిగ, కట్కూరి దినాకర్ మాదిగ, కొట్టెపెల్లి మహేష్ మాదిగ, జింక శ్రీనివాస్ మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..



**నిజాంపేట అక్టోబర్ 11( మన వార్త ప్రతినిధి )** నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కొమ్మాట ఎల్లం రెండు రోజుల క్రితం మేడ్చల్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు చల్మెటి భాగ్యలక్ష్మి నరేందర్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5 వేల తో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధిరాంరెడ్డి,గరుగుల సుధాకర్, మేకలరమేష్, జాల పోచయ్య,కొమ్మాట బాగులు, కొమ్మాట ఇంద్రసేన,కోమట అమర్,విజయ్, కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై అంజిరెడ్డి



**కోదాడ అక్టోబర్ 11(మన వార్త ప్రతినిధి)** కోదాడ పట్టణంలో రోడ్లను ఆక్రమించి ట్రాఫిక్ కు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలో ట్రాఫిక్ ను పరిశీలించిన ఆయన.. దుకాణదారులు రోడ్లపైకి పెట్టిన బోర్డులు, ఇతర సామాగ్రిని తొలగించారు. చిరు వ్యాపారులు సైతం రోడ్లపై వ్యాపారులు నిర్వహించవద్దని ఆయన స్పష్టం చేశారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## మా చెరువును కాపాడాలని గ్రామస్తుల ఆందోళన



**హసన్ పర్తి అక్టోబర్ 11(మనవార్త ప్రతినిధి):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామ శివారు లోని తూర్పు చెరువును కొంత మంది వ్యక్తులు జేసీబీ తో చదును చేశారు మత్తడి తీసేసి మత్తడి రాళ్ళను మొత్తం వేరే దిక్కుకు తరలించారు ఇలా చేయడం వల్ల చెరువులో చాలా నీరు బయటకు వృథాగా పోయి నీటిమట్టం తగ్గిపోయింది చెరువు ఖాళీ అయిన తరువాత కొంతభూమిని అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని అడ్డుకోవడానికి అన్ని పార్టీల నుండి నాయకులు వెళ్ళి చెరువును పరిశిలించగా కబ్జాకి గురైందని గుర్తించి మత్తడి తీసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని చెరువు మత్తడిని పునర్నిర్మించాలని కోరారు. అదే విధంగా చెరువుకు విస్తీర్ణం తెలిపే హద్దురాళ్లను ఎర్పాటు చేసి కబ్జాకోరల నుండి చెరువును కాపాడాలని గ్రామస్థులందరూ తెలిపారు. ఇట్టి చెరువుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో సుమారు 8 లక్షలు మరియు బీ ఆర్ ఎస్ ప్రభుత్వం లో మిషన్ కాకతీయ పథకం కింద సుమారు 14 లక్షలు వెచ్చించి అబివృద్ధి చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. దీనిపై స్థానిక అధికారులు విచారణ చేపట్టాలని కోరారు.

## మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీ నివాస్ కుటుంబాన్ని పరామర్శించిన కంటారెడ్డి



**నిజాంపేట అక్టోబర్ 11( మన వార్త ప్రతినిధి)** మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఏరోళ్ల శ్రీనివాస్ తండ్రి విజ్జయ్య, అనారోగ్యంతో మరణించారు విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ స్వగ్రామమైన చిన్నకోడూరు మండలం గంగపూర్ గ్రామానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ నందికంటి శ్రీధర్, ముషీరాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ నగేష్ ముదిరాజ్, కల్వకుంట పిఏసిఎస్ చైర్మన్ అందె కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ అమలు చేయాలి

**సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా రమేష్. డిమాండ్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 11 (మన వార్త ప్రతినిధి )** స్కిల్డ్ పేమెంట్ తీసుకుంటు వివిధ డిపార్ట్ మెంట్ లలో పని చేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ వర్తింపు చేసి న్యాయం చేయాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కు జీతం తో సంబంధం లేకుండా ఈ ఎస్ ఐ అమలుకు చర్యలు తీసుకోవాలని శనివారం సివిల్ డివైజిఎం రాజేంద్ర ప్రసాద్ కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా రమేష్ రమేష్ మాట్లాడుతూ ఈ ఎస్ ఐ అమలు కోసం సిఐటియు, మరియు వివిధ కార్మిక సంఘాల నేతృత్వంలో జరిగిన పోరాటం వల్ల ఈఎస్ఐ సౌకర్యం సాధించుకోగలిగామని భూక్య రమేష్ అన్నారు. వివిధ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు జీతంతో సంబంధం లేకుండా ఈఎస్ఐ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పదిమంది లోపు ఉన్న కాంట్రాక్టు కార్మికులతో పని చేయిస్తున్న కాంట్రాక్టర్ లకు అర్హత లేదని నిబంధనలను తొలగించాలనీ ఆయన కోరారు. ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకు ఇటువంటి ఆటంకపరమైన నిబంధనలు చేర్చడం వల్ల కాంట్రాక్టు కార్మికులు అనేక సమస్యలకు లోనవుతారని ఆవేదన వ్యక్తం చేశారు సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం లాభాలు తెచ్చిపెడుతున్న అభివృద్ధిలో భాగంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రమ దాగుందన్నారు వారి శ్రమను గుర్తించి జీతంతో సంబంధం లేకుండా స్కిల్డ్ ,అన్ స్కిల్డ్ , సెమి స్కిల్డ్ ఆధారంగా వేతనాలు తీసుకుంటున్న వారందరికీ ఈఎస్ఐ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈకార్యక్రమంలో సూరం లెనిన్, వెంకటేష్ పాల్గొన్నారు.



## మునగాల ప్రజలకు ఎస్ఐ అప్రమత్తత హెచ్చరిక



**మునగాల అక్టోబర్ 11(మన వార్త ప్రతినిధి)** సోషల్ మీడియా మ్యాట్రిమోనియల్ సైట్లలో ఆకర్షణీయమైన ఎన్నారై ప్రొఫైల్లతో భావోద్వేగా బంధం పెంచి వివాహ నమ్మకాన్ని ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నరని,యువతే లక్ష్యంగా ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి మోసాల పట్ల మునగాల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరహా మోసాలను గుర్తించి జాగ్రత్త పడాలని హెచ్చరిస్తూ, అనుమానం వచ్చిన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ కి ఫిర్యాదు చేయాలని మండల ప్రజలకు ఎస్సై సూచించారు.


## ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి రూ.2.80కోట్లతో పట్టణ ప్రధాన రహదారుల పునర్నిర్మాణం

**-సింగరేణి నిధులతో చేపట్టనున్నపనులుపనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలి...**
**-కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని...**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 11 (మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం పట్టణంలో గతపాలకుల నిర్లక్ష్యానికి గురైన ప్రధాన రహదారులను పునర్నిర్మించాలని, మరమత్తులు చేయాలని స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఎట్టకేలకు ఫలించింది. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంతో పలుమార్లు సమావేశమై రహదారుల సమస్యను వివరించడంతో పునర్నిర్మించాలని, మరమత్తులు చేపట్టేందుకు సింగరేణి యాజమాన్యం సుముఖత వ్యక్తం చేసింది. ఈ మేరకు శనివారం పోస్టాఫీసు–రోడ్డు, సింగరేణి హాస్పిటల్ రోడ్డు, బస్టాండు–త్రిమాత టెంపుల్ రోడ్లను సింగరేణి, మున్సిపల్, విద్యుత్, భగీరథ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే కూనంనేని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం వరకు, సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి సింగరేణి ప్రధాన ఆస్పత్రి, అదేవిధంగా సింగరేణి మెయిన్ స్టోర్స్ వరకు మూడు రోడ్లను యుద్ధ ప్రాతిపదికనే పునర్నిర్మాణ పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ మూడు రోడ్ల నిర్మాణంకోసం సంస్థ ద్వారా రూ. 2. 80కోట్లు మంజూరయ్యాయని, పనులను కొద్దిరోజుల్లోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని కూనంనేని తెలిపారు. రెండో దఫాగా బస్టాండు సెంటరు నుంచి త్రిమాత టెంపుల్ వరకు రోడ్డు పునర్నిర్మాణం, రోడ్డు వెడల్పు, బస్టాండు గేట్ సెంటర్లలో హైమాస్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. సంస్థ ద్వారా నిధులు రాబట్టేందుకు నాలుగు నెలలుగా కృషి జరుగుతోందని, యాజమాన్యంపై వత్తిడి తెచ్చిన ఫలితంగా నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రోడ్ల పరిశీలనలో కూనంనేని వెంట జిల్లా కార్యదర్శి ఎస్ కె నగర కమిషనర్ సుజాత, సింగరేణి, ట్రాన్స్కో, మిషన్ భగీరథ అధికారులు సూర్యనారాయణ, రాజేంద్రప్రసాద్, సాంబశివరావు, రంగస్వామి, సాయి, ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు వంగ వెంకట్, రత్నకుమారి, ధర్మరాజు, ముడెత్తుల శ్రీనివాస్, నిర్మల, భాగ్యలక్ష్మి, అమీర్ తదితరులు ఉన్నార

## రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం కోసం పిఎం ధన ధాన్య పథకం..



**జమ్మికుంట, అక్టోబర్ 11( మన వార్త ప్రతినిధి):** భారత ప్రధాన నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగిన పియం ధన ధాన్య యోజన పథకం, అపరాల స్వాళంభన మిషన్ ను శనివారం ప్రారంభ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ను జమ్మికుంట లో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం కోసం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం కోసం ప్రధాని నరేంద్ర మోడీ పీఎం ధన ధాన్య కృషి యోజన పథకం ను ప్రారంభించారని చెప్పారు. ఈ సంవత్సరం జూలై 16 న ఆమోదించిన ఈ పథకం, 6 సంవత్సరాల పాటు రూ,24,000 కోట్ల వార్షిక వ్యయంతో దేశం లోని తక్కువ ఉత్పాదకత గల వ్యవసాయ రంగం లో వెనుకబడిన 100 వ్యవసాయ జిల్లాలకు చెందిన 1.7 కోట్ల మంది రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరేలా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యతను ప్రోత్సహించడం, నీటిపారుదల మరియు నిల్వను మెరుగుపరచడం మరియు రుణ సదుపాయాన్ని నిర్ధారించడం వంటి వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని తెలిపారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్టు, హెడ్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక అని చెప్పారు. అటువంటి రైతులను ప్రోత్సహించేలా భారత ప్రధాని పి.యం ధన ధాన్య కృషి యోజన పథకం ను ఏర్పాటు చేశారని అలాగే అపరాలను సాగు చేసే రైతుల అభివృద్ధి కోసం 11 వేల కోట్లతో అపరాల ఉత్పత్తిని పెంచడం తో పాటు ఆరోగ్యకరమైన ఆహారము అందించడానికి, పరిశ్రమలను ఏర్పాటు చేయడం కొరకు పప్పు ధాన్యాల స్వాళంభన మిషన్ ను చేయడం జరిగిందని వివరించారు. అలాగే వ్యవసాయ రంగంలో మహిళలకు ఆదిగా ప్రాధాన్యత ఇస్తున్నారని తెలుపుతూ రాబోయే రోజుల్లో కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ మరియు అనుబంధ రంగాలు రైతుల సంక్షేమాలకు పాటుపడుతాయని తెలిపారు. అదేవిధంగా పప్పు ధాన్యాలు సాగు చేసే రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో రైతులు,వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారి దయ సింగరేణి కార్మికులకు శ్రీ రామ రక్షా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 11 (మన వార్త ప్రతినిధి)** భద్రాది కొత్తడం రుద్రంపూర్ భద్రాది కొత్తడం రుద్రంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయములోని మహా అన్నదానం కార్యక్రమమును కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సింగరేణి సంస్థ డైరక్టర్ ఆపరేషన్స్ ఎల్. వి. సూర్యనారాయణ డైరక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్స్) కే. వెంకటేశ్వర్లు పాల్గొని జనరల్ మేనేజర్ కార్యాలయములోని అమ్మవారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలను ఆచరించి అనంతరము వారు మహా అన్నదానం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా సింగరేణి ప్రాంతాలన్నిటిలోకి మత సామరస్యానికి ప్రతీక అని, ఒకరిని ఒకరు గౌరవిస్తూ అన్నీ మతాల వారు అన్ని పండుగలను కలిసి జరుపుకునే సంప్రదాయం చాలా గొప్పదని అన్నారు. దసరా సందర్భంగా దేవీ నవరాత్రులను ముగించుకొని కొత్తగూడెం ఏరియాలోని ప్రతీ గని / డిపార్ట్మెంట్ లలో సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేసుకొని అందరినీ ఆహ్వానించి మనమంతా ఒక్కటే అని ఐక్యత ను చాటడమే ఈ మహా అన్నదానం భోజనాల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అనంతరం దసరా ఉత్సవాల సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఇతర విభాగాల అధిపతులు, అధికారులతో పాటు కార్మికులతో కలిసి సహపంక్తి భోజనాలకు హాజరై భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు కొత్తగూడెం ఏరియా గుర్తింపు సంఘం ఏఐటియూసి వైస్ ప్రెసిడెంట్ కే. రాములు, ప్రతినిధ్య సంఘం ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎం. డి. రజాక్, అధికారుల సంఘం (సిఎంఓఏఐ) జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబు, కార్పొరేట్ నుండి డైరెక్టర్స్ తో పాటు వివిద విభాగల అధిపతులు, జిఎం (సిపిపి) ఏ. మనోహర్, జిఎం (ఈఎం) ఎన్. దామోధర రావు, జిఎం (ఈఎం) అండర్ గ్రౌండ్ మైన్స్ వై. రఘురామి రెడ్డి, జిఎం (క్వాలిటి) కొత్తగూడెం రీజియన్ జే. వి. రమణ, జిఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ కే. జి. తివారీ, జిఎం (పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి. వి. కిరణ్ కుమార్, హెచ్ఓడి (పర్సనల్) ఈఈ ఏ. జే. ఎం. మురలీధర్ రావు, ఎస్ఓటు డైరెక్టర్ (ఆపరేషన్స్) బి. రవీందర్, ఎస్ఓటు డైరెక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్స్) సబ్బాని లక్ష్మణ్, కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టు జిఎం జి. వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనేర్ కే. సూర్యనారాయణరాజు, ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఇతర కొత్తగూడెం ఏరియాలోని విభాగాల అధిపతులు, అధికారులు యూనియన్ ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, సూపర్వైసర్, ఉద్యోగులు కాంట్రాక్ట్ ఉద్యోగులు కొత్తగూడెం పరిసర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 11( మన వార్త (ప్రతినిధి)**జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వసతి గృహాల్లో మెనూ ప్రకారం విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు విద్యార్థులను ప్రశ్నలు జవాబుల రూపంలో అడిగి తెలుసుకున్నారు. చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తో పాటు వసతి గృహాలను జిల్లా కలెక్టర్ రాహుల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో హాజరు పట్టికను పరిశీలించారు ప్రతిరోజు ఇన్ పేషంట్, అవుట్ పేషెంట్లు, ఎంతమంది వస్తున్నారు మందులు అందుబాటులో ఉన్నాయా లేవా తదితర వివరాలను సిబ్బందితో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు, అనంతరం రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు, రోగులకు వైద్య సేవలు అందుతున్నాయని తెలపడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు, సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్న జవాబుల రూపంలో అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మెరుగైన పనితీరు కనబరుస్తున్నారని చెప్పారు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల వసతి సౌకర్యాలతో పాటు గుణాత్మక విద్య బోధన లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు బుజ్జి, నిర్మల,స్టాఫ్ నర్స్ అనిత వనిత, ఎమ్మెల్ హెచ్పి కుమారి, ఫార్మసిస్ట్ రవి, ఏఎన్ఎం లు రజిత, మాధవి, తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్లపై అగ్రకులాల కుట్ర




**-42 శాతం కోటా పరిరక్షణకు బీసీలు ఏకం కావాలి...**
**-బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు జనగం కేశవరావు...**

**వాజేడు అక్టోబర్ 11 మనవార్త** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకునేందుకు అగ్రకులాల కుట్ర జరుగుతోందని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు జనగం కేశవరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 60 శాతం ఉన్న బీసీలకు సామాజిక న్యాయం అందించేందుకు ఉద్దేశించిన 42 శాతం రిజర్వేషన్ల సాధనను అడ్డుకోవడం పచ్చి దుర్మార్గం అని ధ్వజమెత్తారు.?42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం వెనుక ఓర్వలేని కొంతమంది కుట్రదారులు ఉన్నారని,ఇది బీసీల అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నమని ఆవేదన వ్యక్తం చేశారు.?గతంలో అగ్రకులాల కోసం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చినప్పుడు ఏ ఒక్కరూ వ్యతిరేకించలేదని గుర్తుచేశారు.బీసీలలోని పేదలకు మేలు చేసే రిజర్వేషన్లను అడ్డుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.?తెలంగాణ ఉద్యమంతో సహా ఎన్నో పోరాటాల్లో ముందున్న బీసీలు నేడు తమ హక్కుల కోసం మళ్లీ ఉద్యమించాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడిందని వాపోయారు.?రిజర్వేషన్లను అడ్డుకునే ఈ కుట్రను ప్రతి ఒక్క బీసీ నాయకుడు ముక్తకంఠంతో ఖండించాలి జనగం కేశవరావు పిలుపునిచ్చారు.బీసీ ప్రజలంతా వెంటనే చైతన్యమై, రిజర్వేషన్ల సాధన కోసం సమిష్టిగా,ఉక్కు సంకల్పంతో ఐక్య పోరాటాలు చేయాలి. అవసరమైతే బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు తమ పదవులకు రాజీనామాలు చేసి,బీసీ ఉద్యమాన్ని మిన్నంటేలా ఉధృతం చేయాలి.?ఇది కేవలం రిజర్వేషన్ల సమస్య కాదు, ఇది బీసీల ఆత్మగౌరవం, మనుగడకు సంబంధించిన పోరాటం అని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షుడు జనగం కేశవరావు అన్నారు.

## పాల్వంచ సొసైటీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్..




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 11 (మన వార్త ప్రతినిధి ):** సహకార సంఘం కార్యాలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం సందర్శించారు. రైతుల వద్ద నుండి పాల సేకరణ కేంద్రం, విజయ డైరీ ద్వారా కేంద్ర ఏర్పాటు, సొసైటీ భవన పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు పాలకవర్గం సభ్యులు రైతు సమస్యలపై కలెక్టర్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, సీఈఓ లక్ష్మీనారాయణ, లక్ష్మి, ఆర్ ఐ నళిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి కనిపించడం లేదని పిర్యాదు



**జహీరాబాద్, అక్టోబర్ 11 (మన వార్త):** కొన్నింటి సుభాష్ (28), తండ్రి నర్సింలు, అనే వ్యక్తి కనిపించడం లేదని పిర్యాదు వచ్చినట్లు చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ మండలం ఖాసింపూర్ గ్రామ నివాసి కొన్నింటి సుభాష్ ఈ నెల 4 వ తేదీ ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. ఆయన కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆయన ఆచూకీ తెలియలేదు. ఈ విషయం పై ఆయన తండ్రి కొన్నింటి నర్సింలు ఫిర్యాదు మేరకు చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్ నందు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్ 87126 61849 నంబర్ కు, ఎస్ఐ చిరాగ్‌పల్లి 87126 56766 నంబర్ కు, సీఐ చిరాగ్‌పల్లి 87126 56731 నంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన బీ జె పి నాయకులు..



**జమ్మికుంట, అక్టోబర్ 11( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని ప్రకాష్ కృషిజ్ఞాన కేంద్రం ప్రధానమంత్రి ధన-దాన్య కృషి యోజన మరియు పప్పుధాన్యాల స్వావలంబన మిషన్ ప్రారంభం, వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి, పశుసంవర్ధకం, మత్స్య సంపద మరియు ఆహార ప్రాసెసింగ్ రంగాలలో 1,100 కి పైగా ప్రాజెక్టుల ప్రారంభోత్సవం మరియు శంకుస్థాపన ప్రధానమంత్రి ధన-ధన్య కృషి యోజన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని జమ్మికుంట లోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేశారు.ప్రత్యక్ష ప్రసారాన్ని బీ జె పి నాయకులు వీక్షించారు.ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు వెంకటేశ్వరరావు బిజెపి నాయకులు ఆకుల రాజేందర్ , కొలకాని రాజు అనేకమంది రైతులు, యువ శాస్త్రజ్ఞులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ పై ఆరోపణలు సరికాదు..




**జమ్మికుంట, అక్టోబర్ 11( మన వార్త (ప్రతినిధి):**
మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ పై ఆరోపణలు సరికాదని జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రంరాజు సురేందర్ రాజ్, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ లు తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి, మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ హుజురాబాద్ పట్టణంలో శుక్రవారం పత్రిక సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపికి సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ,మేము టిక్కెట్లు ఇస్తామని జవాబు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఈటల రాజేందర్ పైన వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ పార్టీ టికెట్ పార్టీ అధిష్టానం ఇస్తుందని పత్రికా ముఖంగా సమాధానం చెప్పడం హాస్యస్పదమని అన్నారు.ఏ పార్టీకైనా ఆయా రాష్ట్ర అధ్యక్షులు మాత్రమే బీ ఫారాలు ఇస్తారు కానీ అధ్యక్షుని కూడా ఎవరో ఒకరు పేర్లు సూచించాలి అనే విషయాన్ని కొందరు నాయకులు మరిచిపోయారని అన్నారు. ఏ రాజకీయ పార్టీ కైనా వ్యక్తులు సమూహముతో వ్యవస్థ నిర్మాణం,పార్టీ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. పార్టీ అంటే ఒక వ్యక్తి కాదని అందరూ కలిస్తేనే ఒక రాజకీయ పార్టీగా ఏర్పడుతుందని ఈ విషయం అర్థం చేసుకోకపోవడం వారి అవివేకం అని అన్నారు. ఒక వ్యవస్థలో కొంతమందితో నిర్మాణం ఏర్పడితే దానిని రాజకీయ పార్టీ అనరని అది కేవలం లిమిటెడ్ సంస్థగా మాత్రమే ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీ అంటే వ్యక్తులు, వ్యవస్థ తోనే ఏర్పడతాయని పేర్కొన్నారు.ఈటల రాజేందర్ మాట్లాడిన అంశం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని స్పష్టంగా చెప్పినప్పటికీ కూడా ఆ అంశంలో కొందరు నాయకులు ద్వంద అర్థాలు తీస్తూ వక్రబుద్ధితో మాట్లాడడం సభకు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులుగా మాట్లాడే అంశాన్ని కేవలం వ్యక్తిగత మాటలే అని బయట ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.భారతీయ జనతా పార్టీలో ఈటల రాజేందర్ కు భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం అతని రాజకీయ నాయకత్వాన్ని చూసి అనేక పదవులు కట్టబెడుతుంటే వాటిని జీర్ణించుకోలేక కొందరు వ్యక్తిగత దూషణలు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో పార్టీ అంతర్గత సమస్యలు వచ్చినప్పుడు పార్టీ నాయకత్వం ముందుండి సరి చేయవలసిన బాధ్యత వారికి ఉంటుందని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం లో బిజెపి పార్టీ రెండు వర్గాలుగా విభజిస్తూ పార్టీని ఎదుగుదల లేకుండా కొందరు చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో లేదా మండల స్థాయిలో పార్టీ సమన్వయం లోపించినప్పుడు అధిష్టానం చక్కబెట్టవలసింది పోయి హుజురాబాద్ నియోజకవర్గం లో రెండు వర్గాలుగా వేరు చేయడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గం లోని స్థానిక సంస్థల బిజెపి అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తారని బిజెపి నాయకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం ఈటల రాజేందర్ కు రెండు దశాబ్దాలకు పైగా విడదీయని అనుబంధం ఉందని చెప్పారు.ఈటల రాజేందర్ హుజురాబాద్ నియోజకవర్గం లో పర్యటన చేస్తున్న సందర్భంలో గ్రామీణ ప్రాంత ప్రజలు, పట్టణ ప్రాంతం జనం ఈటలకు చూసి జేజేలు కొడుతుంటే ఇతర పార్టీ నాయకులకు వెన్నులో వణుకు పుడుతుందని చెప్పారు. ఈటల రాజేందర్,బిజెపి పార్టీ నాయకుల నాయకత్వం హుజురాబాద్ నియోజకవర్గం లో స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఫిషరీస్ మాజీ చైర్మన్ బోయిన నారాయణ, మహేష్ వెంకటేష్ రామ్ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయాల కోసమే బీసీ వాదాన్ని వాడుకుంటున్నారు




**మునగాల అక్టోబర్ 11(మన వార్త (ప్రతినిధి)**
సగభాగానికి పైగా ఉన్న బీసీలకు స్థానిక ఎన్నికలలోనే కాకుండా అసెంబ్లీ, పార్లమెంట్ మరియు చట్టసభలలో కూడా ఇదే విధంగా రిజర్వేషన్లను కేటాయించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునగాల మండల కేంద్రంలోని సుందరయ్య భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలలో గందరగోళాన్ని సృష్టించే విధంగా రాజకీయ నాయకులు ఉన్నారని, బీసీలకు కేటాయించిన 42 రిజర్వేషన్లను అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయంతో అసెంబ్లీలో 42 శాతం బీసీల రిజర్వేషన్లు అనే జీవోను పాస్ చేసి పార్లమెంటుకు పంపించగా, బీసీ జాతీయ నాయకుడు అని, జాతీయ అధ్యక్షుడిని అని చెప్పుకునే ఆర్.కృష్ణయ్య ప్రధానమంత్రి మోడీతో మాట్లాడి ఎందుకు పార్లమెంటులో పాస్ అయ్యే విధంగా కృషి చేయడం లేదో తెలపాలని, బీసీల పేరు చెప్పుకొని అనేక పార్టీలు మారుతూ ఎమ్మెల్యేగా,రాజ్యసభ సభ్యుడిగా పదవులు అనుభవిస్తున్నారు తప్ప బీసీల కోసం, బీసీల హక్కుల కోసం ఎలాంటి కృషి చేయడం లేదని అన్నారు. బీసీల కోసం బిజెపి నాయకులతో కొట్లాడి అయిన 42 శాతం రిజర్వేషన్ను పార్లమెంటులో ఆమోదించేలా చేయాలని లేదంటే వెంటనే రాజ్యసభకు రాజీనామా చేయాలని అన్నారు. బీసీలను అడ్డం పెట్టుకొని పదవి మీద వ్యామోహంతో వ్యవహరిస్తున్నారే తప్ప, బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన ఆయనకు లేదని, బీసీల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. బీసీ హక్కులు గాని, దేశ ప్రజల హక్కులు గాని, కార్మికుల సమస్యల హక్కులు గాని ప్రజల సమస్యలపై పోరాడే విధంగానే రాజకీయ విధానాలు ఉండాలని, అలాకాకుండా ఓట్ల రాజకీయం చేస్తున్న ఇలాంటి వారిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. భారతదేశంలోని బిజెపి పాలిత ప్రాంతాలైన పది రాష్ట్రాలలో రాజకీయం వ్యభిచారంగా మారిందని, అదేవిధంగా అన్ని రాష్ట్రాలలో రాజకీయ పార్టీలు అవలంబిస్తున్నాయని, ఆ పార్టీ నుండి ఈ పార్టీలోకి, ఈ పార్టీ నుండి ఆ పార్టీలోకి మారుతూ పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని, కిందిస్థాయి నాయకులకు ఎమ్మెల్యేలు ఎంపీలే మారుతున్నారు మేము మారితే తప్పేంటి అని అనుకుంటున్నారని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇది కాదని, దానిని మరిచి రాజకీయ నాయకులందరూ ప్రవర్తిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో బచ్చలకూర స్వరాజ్యం, కొంపెల్లి వెంకటనారాయణ, మండవ వెంకటాద్రి, బచ్చలకూర మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ క్వాలిటీ సర్విసెస్ అసిస్మెంట్ టీం పల్లె దవాఖాన సందర్శన..



**జమ్మికుంట, అక్టోబర్ 11( మన వార్త (ప్రతినిధి):**
జమ్మికుంట మండలం బిజిగిరిషరీఫ్ పల్లె దావకానకు నేషనల్ క్వాలిటీ సర్వీసెస్ అసిస్మెంట్ టీం శనివారం సందర్శించారు. జాతీయ స్థాయి గుర్తింపు సర్టిఫికెట్ కోసం నాణ్యత ప్రమాణాలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బిజిగిరి షరీఫ్ ఆయుష్య ఆరోగ్య మందిరంలో ఏమేమి ఉన్నాయి మనం ఇచ్చిన మందులు సర్వీసెస్ గురించి శుభ్రత పరిశుభ్రత గూర్చి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించి జాతీయస్థాయి గుర్తింపు సర్టిఫికెట్ ఇస్తారని తెలిపారు. హుజురాబాద్ డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు హుజురాబాద్ లో ఉన్న అన్ని సబ్ సెంటర్లో జాతీయస్థాయి గుర్తింపు రావాదానికి కృషి చేస్తున్నట్లుగా నేషనల్ టీం తెలిపింది. ఈ కార్యక్రమంలో నేషనల్ టీం అజయ్ సింగ్ సేకలత,డాక్టర్ చందు, వావిలాల ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్డాక్టర్ వరుణ, డాక్టర్ కార్తీక్ బిజిగిరి షరీఫ్,మెడికల్ అధికారి డాక్టర్ మొగిలి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ,టెక్నికల్ మేనేజర్ సాగర్,సదానందం,ఫార్మసిస్ట్రాజా శ్రీధర్ రావు, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఏఎన్ఎంలు శ్రీముఖ,తిరుమల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## భారతదేశ సుప్రీంకోర్టు జడ్జి పై జరిగిన దారుణమైన దాడిని మాల సంఘం తీవ్రంగా ఖండిస్తుంది



**పెద్దపెల్లి ,అక్టోబర్ 11 (మన వార్త ప్రతినిధి):** భారతదేశ సుప్రీంకోర్టు జడ్జి అయినా డి ఆర్ గవాయి పై జరిగిన దారుణమైన దాడిని మాల సంఘం తీవ్రంగా ఖండిస్తుంది, దేశ అత్యున్నత న్యాయస్థానానికి చెందిన జడ్జిపై ఇలాంటి దుశ్చర్యలు జరగడం ప్రజాస్వామ్య విలువలకు మచ్చ తేవడమే కాకుండా న్యాయవ్యవస్థ స్వతంత్రతపై , భావ ప్రకటన స్వేచ్ఛ,మరియు రాజ్యాంగంపై దాడిగా మేము భావిస్తున్నాము, గవాయి సౌమ్యులు బుద్ధిష్టు, సామాజిక న్యాయము, దళితుల హక్కుల కోసం కట్టుబడి పోరాడుతున్న ప్రముఖ వ్యక్తి అలాంటి వ్యక్తిపై దాడి జరగడం సమాజంలో అణిచివేతకు గురైన వర్గాల గొంతును అనగదొక్కే ప్రయత్నం అని మేము ఆవేదన చెందుతున్నాము, మాల సంఘం ఈ దాడి పై తక్షణ విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తుంది, సామాజిక న్యాయము రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం మాల సంఘం ఎల్లప్పుడు ముందుంటుందని, వక్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాల సంఘం రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ మాలం మధు మల్లేశం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ మర్రి ఐలయ్య, జన విజ్ఞాన పరిషత్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి జూపాక పోశం, నంది నరేష్, టీం పెద్దపెల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అందుగుల రాజేశం, దాసరి రాజు,ముక్కా సుదర్శన్, పిట్టల వెంకటి కడమండ శ్రీహరి, గడ్డం నారాయణ, బొమ్మక వెంకటేశ్వర్లు, నల్లి శంకర్, దెబ్బేట భానుచందర్, దాసరి కిష్టయ్య, దాసరి రమేష్, దారా కుమార్, గూటం కొమరయ్య, వీరితోపాటు మాల సంఘం సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయమూర్తిపై దాడి ప్రజాస్వామ్యంపై దెబ్బ...

**–అక్టోబర్ 13న నల్లజెండాలతో నిరసనకు ఎమ్మార్పీఎస్ పిలుపు..**

**ఇల్లంతకుంట,అక్టోబర్ 11 (మన వార్త ప్రతినిధి):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ,ఆ దాడిని దేశ రాజ్యాంగ వ్యవస్థపై జరిగిన దాడిగా పరిగణించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) నాయకులు డిమాండ్



చేశారు. ఈ మేరకు ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కో–కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ మాట్లాడుతూ,ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దాడి చేసిన రాకేష్ కిషోర్‌పై లోతైన విచారణ జరిపి, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాజ్యాంగ వ్యవస్థలో అత్యున్నత పదవిలో ఉన్న న్యాయమూర్తిపై దాడి జరగడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని రాకేష్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడికి నిరసనగా అక్టోబర్ 13న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్ల జెండాలతో భారీ నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు,కార్యకర్తలు ఈ నిరసనలో విస్తృతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు మాదిగ,మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ,సీనియర్ నాయకులు కాసుపాక శంకర్ మాదిగ,సావనపెల్లి ప్రభాకర్ మాదిగ,కాసుపాక రమేష్ మాదిగ,సావనపెల్లి రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న అయిత సత్యనారాయణ



**గజ్వేల్ అక్టోబర్ 11 మన వార్త ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మహాలక్ష్మి వెంచర్ లో ఆర్యవైశ్య మహాసభ నాయకులు కాశీనాథ్ శారద దంపతులు నూతన గృహ ప్రవేశ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా మణిదీప నివాసిని పూజా కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ మాట్లాడుతూ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మణిద్వీప నివాసిని పూజా నిర్వహించడం అభిందనీయం అని ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు

## మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు...

**–పట్టణ సీఐ శివశంకర్...**

**కోదాడ అక్టోబర్ 11(మన వార్త ప్రతినిధి)** మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే బాధ్యులపై చర్యలు తప్పవని కోదాడ టౌన్ సీఐ శివశంకర్ అన్నారు. శనివారం పట్టణంలో మైనర్ డ్రైవింగ్



చేసినటువంటి 35 ద్విచక్ర వాహనాలు, వాటి నీ డ్రైవ్ చేసిన వ్యక్తులు వారి తల్లిదండ్రులు అందరికీ పట్టణ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి. అనంతరం ఆయన మాట్లాడారు. రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కలిగించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. లైసెన్స్, సి–బుక్, ఇన్సూరెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో 90 శాతం ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చునని చెప్పారు. కుటుంబ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలను నపడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం కేసు నమోదు..



**జమ్మికుంట, అక్టోబర్ 11( మన వార్త ప్రతినిధి):** ఆర్మీ లో సెలెక్ట్ కాలేదని మనస్తాపంతో యువకుడు ఇంటిలోనికి వెళ్లిపోయాడని యువకుని తండి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ వివరాల ప్రకారం కోరపల్లి గ్రామానికీ చెందిన తాటి కంటి సమ్మయ్య కుమారుడు కొడుకు తాటి కంటి నాగరాజు( 28) డిగ్రీ చదువుకొని ఆర్మీలో అన్ని టెస్టులలో క్వాలిఫై అయ్యాడు. చివరికి ఇంప్రెషన్ విషయంలో ఆ ఉద్యోగం రాకుండా రిజెక్ట్ అయింది. అప్పటి నుండి మానసికంగా కుంగిపోతు, ఫోన్ చూసుకుంటూ బాధపడుతూ ఏ పని చేయకుండా ఇంటిలోనే ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి అన్నం తింటున్న సమయంలో నా కొడుకు తన ఫోన్ ఇంట్లోనే వదిలివేసి ఏ విషయం చెప్పకుండా ఇంట్లో నుండి వెళ్ళిపోయాడు. తెలిసిన వారిని, బంధువులను,శ్నేహితులను విచారించిన ఆచూకీ తెలియకపోవడంతో యువకుని తండ్రి శనివారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# కమలం పార్టీలో కదలికలు..




**కార్యకర్తల్లో కలవరం...**

**–కార్యకర్తల్లో కలవరం...**

**జమ్మికుంట, అక్టోబర్ 11( మన వార్త ప్రతినిధి):** ఈ మధ్య కాలంలో బిజెపి పార్టీలో కదలికలు మొదలయ్యాయి. హుజూరాబాద్ నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యక్తం గా పార్టి నాయకులు,కార్యకర్తలు డైలమాలో పడ్డారు. రెండు వర్గాలుగా నడుస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనితో కొందరు కార్యకర్తలు,నాయకులు సమావేశాలలో పాల్గొనకుండా గప్ చుప్ గా వుంటున్నారు. ఎవరి సమావేశంలో పాల్గొంటే ఎటువైపునుండి కంటు కావలసి వస్తుందో అని సందిగ్ధంలో పడ్డారు. సమావేశంలో పాల్గొని కంటు అవడం కంటే గప్ చుప్ గా వుంటే మేళని అనుకుంటున్నారు. మొన్న జరిగిన హుజూరాబాద్ సమావేశంలో మాజి మంత్రి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నేను లోకల్ వాడిని నేను 25 ఏళ్లుగా ఈ నియోజకవర్గంలో నాయకుడిగా కొనసాగాను స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ బీఫామ్ నేనే ఇస్తా అని చెప్పిన విషయం తెలిసిందే,భారతీయ జనతా పార్టీలో టిక్కెట్లు ఎవరికి ఇవ్వాలి, అనేది హైకమాండ్ మాత్రమే నిర్ణయం తీసుకుంటుందని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల్లో టిక్కెట్ల విషయంలో రాష్ట్ర నాయకత్వం నిర్ణయం మేరకు మాత్రమే జిల్లా నాయకత్వం బి.ఫాం ఇస్తుందని స్పష్టం చేశారు. ఫలానా వ్యక్తి నిర్ణయం చేస్తేనే, ఫలానా గ్రూప్ చెబితేనే టిక్కెట్లు ఇచ్చే సాంప్రదాయం బీజేపీలో ఉండదని కుండ బద్దలు కొట్టారు. భారతీయ జనతా పార్టీ కోసం ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న కార్యకర్తల, నాయకుల సేవలకు తగిన గుర్తింపు ఉంటుంది. అలాంటి వారికి జిల్లా, రాష్ట్ర పార్టీ అన్ని విధాల అవకాశాలు కల్పిస్తుంది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర పార్టీ సూచనల మేరకు జిల్లా నాయకత్వం టికెట్లను ప్రకటిస్తుంది. ఏ ఒక్క వ్యక్తి ప్రమేయంతోనో, ప్రభావంతోనో భారతీయ జనతా పార్టీలో టికెట్లు రావు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. గ్రూపులు కట్టే వారికి, వర్గాలు,వర్ణాలతో ప్రభావితం చేయాలనుకునే వారికి ఎన్నటికీ టిక్కెట్లు రావు. ఆ సంప్రదాయం బీజేపీలో ఉండదన్నారు. బీజేపీ సిద్దాంతాలే కాషాయ జెండాకు రక్షణ కవచం. పార్టీ సిద్దాంతాలకు వ్యతిరేకంగా తెలిసీ తెలియకుండా కొంతమంది చేసే వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన పనిలేదు. ఎవరో ఏదో చెబితే నమ్మి మోసపోయే గుణం బీజేపీ సైనికులకు లేదు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేయడమే బీజేపీ కార్యకర్తల లక్ష్యం. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తల, ప్రజల అభిప్రాయాల మేరకే బీజేపీ పక్షాన టిక్కెట్లు వస్తాయి. ఈ విషయంలో ఎవరి మాటలూ నమ్మి మోసపోవద్దని కార్యకర్తలను కోరారు. దీనితో కార్యకర్తలు డైలమా లో పడ్డారు. రెండు వర్గాలు గా వుండకుండా అందరి కార్యకర్తలను కలుపుకొని కార్యక్రమంలో పాల్గొంటే ప్రజలలో అపనమ్మకాలు తొలగిపోతాయని పార్టి శ్రేణులు అభిప్రాయ పడుతున్నారు. ఇలాగే కొనసాగితే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీ పలుచన పడుతుందనే బిన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

# ఆకులు కాదు ఇవి బ్రహ్మాస్త్రాలు..



ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ఈ తరుణంలో మనం మన ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే, మనం రోజుని ఆరోగ్యకరమైన రీతిలో ప్రారంభించాలి. ఇలాంటి పరిస్థితుల్లో ఉదయాన్నే కరివేపాకును నమలడం మంచి పద్ధతి.. అని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి దక్షిణ భారత వంటకంలో కరివేపాకు ఉండాల్సిందే.. కూర అయినా పప్పు, పచ్చడి ఇలా అన్నింటిని కరివేపాకు సహాయంతో తయారుచేస్తారు.. ఇది చాలా రుచిగా ఉంటుంది. ఇంకా వంట రుచిని మరింత పెంచుతుంది. అయితే, కరివేపాకులో ఎన్నో పోషకాలు దాగున్నాయి. అందుకే.. ప్రతిరోజూ ఉదయం పరగడుపున తాజా కరివేపాకులను నమిలి తింటే.. వారి ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని.. ఇది శరీరానికి చాలా మంచిదని చెబుతున్నారు. కరివేపాకు ఆకులు నాలుగు ఉదయాన్నే తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది: కరివేపాకును ఖాళీ కడుపుతో నమలడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఉదయం పూట ఏమీ తినకుండా తిన్నప్పుడు జీర్ణ ఎంజైమ్‌లు ఉత్తేజితమై ప్రేగు కదలికలను సులభతరం చేస్తాయి. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం పొందడంలో మీకు సహాయపడుతుంది. మార్నింగ్ సిక్నెస్ నుంచి ఉపశమనం: ఉదయం నిద్ర లేచిన తర్వాత చాలా మంది బలహీనత, తల తిరగడం, వాంతులు, వికారం లాంటి సమస్యలను ఎదుర్కొంటారు. అటువంటి లక్షణాలతో బాధపడుతున్న వారు.. కొన్ని కరివేపాకు ఆకులను నమిలితే, వారి జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అంతేకాకుండా.. ఇలా చేస్తే రిఫ్రెష్ గా ఉండటంతోపాటు మార్నింగ్ సిక్నెస్ నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు.. బరువు తగ్గుతారు: ఊబకాయంతో బాధపడుతున్న వారు ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన తర్వాత కరివేపాకును నమలాలి. ఎందుకంటే ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీనివల్ల శరీర నిర్విషీకరణ బాగా జరుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిని కూడా తగ్గించవచ్చు. మీరు కూడా బరువు పెరగడం వల్ల ఇబ్బంది పడుతుంటే.. పొట్ట కొవ్వును ఎలాగైనా తగ్గించుకోవాలనుకుంటే, కరివేపాకు మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. జుట్టుకు మంచిది: కరివేపాకు జుట్టు రాలడాన్ని నిరోధించడంలో మీకు సహాయపడుతుంది. ఉదయం పూట ముందుగా ఒక గ్లాసు నీరు తాగాలి. కొన్ని నిమిషాల తర్వాత, మీరు కొన్ని తాజా కరివేపాకులను నమలవచ్చు. ఆకులను సరిగ్గా నమలి తినండి.. అల్పాహారం తీసుకునే 30 నిమిషాల ముందు తింటే చాలా మంచిది..

## 500 కోట్ల క్లబ్‌లో ఘనంగా దూసుకెళ్లిన కాంతార చాప్టర్ - 1!



దసరా కానుకగా రిలీజ్ అయిన 'కాంతార చాప్టర్ - 1' బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో కలెక్షన్లు రాబడుతోంది. కేవలం లిలి9 రోజుల్లోనే 500 కోట్ల మార్క్‌ను దాటుతూలిలి, ఈ ఏడాది అత్యధిక వసూళు సాధించిన టాప్ చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. ఈ స్థాయిలో థియేట్రికల్ రన్ కొనసాగితే, 800 కోట్ల క్లబ్ వైపు కూడా దూసుకెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. అని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. శు క్రవారం విడుదల చేసిన అధికారిక పోస్టర్‌లో, ప్రపంచవ్యాప్తంగా 509 కోట్లు వసూలు చేసినట్లు చిత్రబృందం ప్రకటించింది. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తీసిన ఈ చిత్రం, కథా నిర్మాణం, నేటివిటీ, రౌద్రభక్తి మేళవింపు, హృదయాన్ని దోచుకునే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ తో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఉత్తరాదిలో కూడా ఇదే స్థాయిలో కలెక్షన్లు సాధించడం విశేషం. ప్రత్యేకంగా గ్రామీణ నేపథ్యం, ఫోక్ కల్చర్‌ను మిళితం చేసిన కథనానికి విశేష స్పందన లభిస్తోంది. ప్రజలు థియేటర్లకే పరిమితం కాకుండా, సోషల్ మీడియాలో కూడా ఈ చిత్రానికి భారీగా మద్దతు ఇస్తున్నారు. ప్రస్తుతం 'కాంతార చాప్టర్ - 1' వసూళ్ల వేగం చూసి, ట్రేడ్ సర్కిల్స్ ఒకే మాట చెబుతున్నాయి "ఈసారి కౌంట్ కోట్లలో కాదు... రికార్డులే లెక్కపెట్టాలి!" ఇంకా ఈ మూవీపై సోషల్ మీడియా క్యాప్షన్స్, హిట్స్ బ్రేక్‌డౌన్, ట్రేడ్ రిపోర్ట్ స్టైల్‌లో వేరే ఫార్మాట్ కావాలంటే కూడా చెపు బుజ్జి, వెంటనే రెడీ చేస్తా ??

# "బావమరిది నితిన్ పెళ్లి..





**హంగామా మొత్తం ఎన్టీఆర్ భుజాన!"**

ఈ ఏడాది టాలీవుడ్ లో ఉన్న సగం మంది బ్యాచిలర్స్.. పెళ్లిపీటలు ఎక్కారు. కొందరికి నిశ్చితార్థాలు అవ్వగా.. ఇంకొందరు ఎంచక్కా పెళ్లిళ్లు చేసుకొని ఒక ఇంటివారయ్యారు. అందులో నార్నె నితిన్ కూడా యాడ్ అయ్యాడు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ బావమరిదిగా ఇండస్ట్రీకి పరిచయమయ్యాడు నితిన్. ఎన్టీఆర్ భార్య లక్ష్మీ ప్రణతి తమ్ముడే నార్నె నితిన్.రాజావారు సినిమాతో ఎంట్రీ ఇచ్చినా .. దానికన్నా ముందు మ్యాడ్ సినిమా రిలీజ్ అయ్యి మంచి విజయం అందుకోవడంతో మొదటి సినిమాతోనే హిట్ అందుకున్న గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక దీంతో వెంటనే పెద్దలు నితిన్ కు పెళ్లి చేయాలని ప్లాన్ చేశారు. దగ్గుబాటి వెంకటేష్ కు దగ్గరి బంధువులు అయిన తాళ్లూరి వెంకట కృష్ణ ప్రసాద్, స్వరూపల కుమార్తె అయిన శివాని తాళ్లూరితో నార్నె నితిన్ పెళ్లి జరిపించాలని పెద్దలు నిశ్చయించి గతేడాది వీరి నిశ్చితార్థాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఇక నేడు నితిన్ - శివానిల వివాహం ఘనంగా జరగనుంది. హైదరాబాద్ శివారులోని శంకర్ పల్లిలో వీరి వివాహం మరికొద్దిసేపటిలో జరగనుంది. బావమరిది పెళ్లి హడావిడి మొత్తం బావ ఎన్టీఆర్ తన భుజాన వేసుకున్నట్లు తెలుస్తోంది. అక్క ప్రణతి, బావ ఎన్టీఆరే కళ్యాణమండపంలో అందరినీ ఆహ్వానిస్తూ కనిపించారు. ఇక ఎన్టీఆర్ లుక్ చాలా కొత్తగా ఉంది. గుబురు గడ్డం, స్లిమ్ పర్సనాలిటీతో ఎంతో అందంగా కనిపించాడు. డ్రాగన్ సినిమా కోసం మెయింటైన్ చేస్తున్న లుక్ లా కనిపిస్తుంది. పెళ్లి కొడుకు నితిన్ లైట్ పింక్ కలర్ షేర్వాణీలో మెరవగా.. పెళ్లికూతురు శివాని రెడ్ అండ్ గోల్డ్ కాంబినేషన్ పట్టుచీరలో ఎంతో అందంగా కనిపించింది. ఈ పెళ్ళికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ గా మారాయి.


# ఆర్కిటిక్ ఓపెన్‌లో మెరుపు

## సెమీస్‌కు దూసుకెళ్లిన అన్మోల్ ఖర్బ్



భారత బ్యాడ్మింటన్‌కు మరో కొత్త నక్షత్రం వెలుగుతుందని సూచించే ప్రదర్శనను యువ షట్లర్ అన్మోల్ ఖర్బ్ అందించింది.లిలి ఫిన్‌లాండ్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక లిలిఆర్కిటిక్ ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్‌లిలిలో అద్భుతమైన ఆటతీరుతో ఆమె సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో 18 ఏళ్ల అన్మోల్, డెన్మార్క్‌కు చెందిన అమేలి షూల్జ్‌ను 21%-15, 21-%14 సెట్స్ తేడాతో చిత్తుగా ఓడించింది.లిలి మొదటి నుంచే మ్యాచ్‌పై కంట్రోల్ సాధించిన అన్మోల్, అటాకింగ్ షాట్లు, నెట్ గేమ్‌తో ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశమివ్వలేదు. సూపర్ 500 స్థాయి టోర్నీలో సెమీస్టేజ్‌కు చేరడం అన్మోల్ కెరీర్‌లో ఇదే మొదటిసారి.లిలి అంతర్జాతీయ వేదికపై ఇంత త్వరగా ప్రభావం చూపిన ఈ యువతిపై ప్రస్తుతం లిలిభారత బ్యాడ్మింటన్ అభిమానులు పెద్ద ఆశలు పెట్టుకున్నారు.లిలి పీవీ సింధు, సైనా నెహ్వాల్ తర్వాత వచ్చే తరం టాలెంట్‌లో అన్మోల్ పేరు ముందుసారిగా వినిపించడం, దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఆటగాళ్ల ప్రపంచంలో 18 ఏళ్ల వయసులోనే ఇలాంటి ప్రదర్శన ఇవ్వడం చిన్న విషయం కాదు.లిలి ఆత్మవిశ్వాసం, వేగం, టెక్నిక్ మూడింటినీ సమతూకంగా చూపిన అన్మోల్, సెమీస్‌లో కూడా తన దూకుడు కొనసాగిస్తుందని అభిమానులు నమ్ముతున్నారు. ప్రస్తుతం భారత బ్యాడ్మింటన్‌కు అవసరమైనది ఇలాంటి ఫ్రెష్ ఎనర్జీ.లిలి ఆ గ్యాప్‌ను అన్మోల్ నింపగలదనే నమ్మకం కోచ్‌లు, ట్రేడ్ వర్గాల్లో పెరుగుతోంది. సెమీఫైనల్ మ్యాచ్‌కు దేశం మొత్తం ఆమెపై దృష్టి పెట్టింది.

# "డిసెంబర్‌లో ఐపీఎల్ 2026 వేలం సిద్ధం!"




ముంబై క్రికెట్ సర్కిల్‌లో మళ్లీ ఉత్సాహం రగులుతోంది.లిలి ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌కు సంబంధించిన ఆటగాళ్ల వేలంపాటను డిసెంబర్ రెండో వారంలో నిర్వహించే అవకాశాలు బలంగా వినిపిస్తున్నాయి. బీసీసీఐ ఇంకా అధికారిక తేదీ ప్రకటించకపోయినా, డిసెంబర్ 13 నుంచి 15 వరకు వేలం జరిగే చాన్స్ ఉందని క్రికెట్ వర్గాలు సమాచారాన్ని అందిస్తున్నాయి.రిటెన్షన్ డెడ్‌లైన్ - నవంబర్ 15 కీలక తేదీ బోర్డు ఇప్పటికే అన్ని ఫ్రాంచైజీలకు నవంబర్ 15 లోపల రిటెన్షన్ జాబితా సమర్పించాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. అంటే, జట్లు ఏ ఆటగాళ్లను తమ వద్ద ఉంచుకోవాలనుకుంటున్నాయి, ఎవరిని వేలానికి వదిలేస్తున్నాయి అన్నది రాబోయే వారాల్లో స్పష్టమవుతుంది.ఫ్రాంచైజీల్లో వ్యూహాత్మక సమావేశాలు జోరందుకున్నాయి.జట్లు క్యాప్ స్పేస్ మేనేజ్‌మెంట్‌లిలి, యువ ఆటగాళ్ల ఎంపిక, సీనియర్ స్టార్‌ల భవిష్యత్ ప్లాన్‌లులిలి వంటి అంశాలపై అంతర్గత చర్చల్లో నిమగ్నమయ్యాయి.మెగా వేలం సువాసనలిలి మళ్లీ కనిపిస్తుండడంతో, కొత్త సర్ప్రైజ్ పిక్స్, అన్‌క్యాప్డ్ టాలెంట్స్ వార్తల్లోకి చేరే అవకాశముంది.క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి పీక్ కు ఐపీఎల్ వేలం అనగానే నెంబర్ గేమ్ మాత్రమే కాదుభావోద్వేగాలకు కూడా హబ్ అవుతుంది. అభిమానులు ఇప్పటికే సోషల్ మీడియాలో "ఎవర్ని రిటైన్ చేస్తారు? ఎవరు కొత్తగా వస్తారు?" అనే చర్చల్లో మునిగిపోయారు.డిసెంబర్ వేలం కౌంట్‌డౌన్ స్టార్ట్ఎవరి అదృష్టం ఏ ఫ్రాంచైజీని చేరుతుందో చూడాలి!

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com